సంచలన దినపత్రిక
# హంస కలం వార్త
PRGI :T/TG/2026/0126/4786/1242

రిపోర్టర్లు కావలెను
హైదరాబాద్ కేంద్రంగా తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో దిగ్విజయంగా నడపబడుచున్న హంస కలం వార్త పత్రికకు జిల్లాల వారిగా స్టాపర్‌లు, మండలాల వారిగా
రిపోర్టర్లు కావలెను (అనుభవం గల వారికి ప్రాధాన్యత)
సంప్రదించవలసిన సెల్ నెంబర్
9346255044
9966555449
సంచలన దినపత్రిక హంస కలం వార్త
PRGI :T/TG/2026/0126/4786/1242

తెలంగాణ - ఆంధ్రప్రదేశ్,సంపుటి :01,సంచిక : 41 ,చీఫ్ ఎడిటర్ : వడ్లే మధుసూదన్ చారి,వెల రూ. 4/-. బుధవారం 25-02-2026

## ఈపీఎఫ్ఓ ఖాతాదారులకు శుభవార్త... ఆ డబ్బు నేరుగా బ్యాంక్ అకౌంట్లోకి!



- ఈపీఎఫ్ఓలోని అన్‌క్లెయిమ్డ్ డిపాజిట్ల ఆటోమేటిక్ రిఫండ్
- 31 లక్షలకు పైగా ఖాతాల్లో రూ.10,903 కోట్ల నిల్వలు
- ఆధార్ లింక్ అయిన బ్యాంకు ఖాతాల్లోకి నేరుగా జమ
- పైలట్ ప్రాజెక్టు కింద ముందుగా 7 లక్షల మందికి ప్రయోజనం
- క్లెయిమ్ ఫారాలు, డాక్యుమెంట్లు సమర్పించాల్సిన అవసరం లేదు

ఉద్యోగుల భవిష్య నిధి సంస్థ (ఈపీఎఫ్ఓ) ఖాతాల్లో చాలాకాలంగా క్లెయిమ్ చేయకుండా ఉన్న డిపాజిట్లను తిరిగి చందాదారులకు అందించేందుకు కేంద్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ఇకపై ఎలాంటి క్లెయిమ్ ఫారాలు లేకుండానే, ఈ సొమ్మును నేరుగా వారి బ్యాంకు ఖాతాల్లోకి జమ చేయనున్నారు. ఈ నిర్ణయం వల్ల సుమారు 31 లక్షల మందికి పైగా ఖాతాదారులకు ప్రయోజనం చేకూరనుంది. కేంద్ర కార్మిక శాఖ మంత్రి మన్‌సుఖ్ మాండవీయ అధ్యక్షతన జరిగిన సమీక్షా సమావేశంలో ఈ మేరకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. ఈపీఎఫ్ఓ వద్ద ప్రస్తుతం 31.86 లక్షల ఖాతాలు నిరుపయోగంగా - మిగతా 2 లో

# నీటి హక్కులపై రాజీ ప్రసక్తే లేదు: సీఎం రేవంత్ రెడ్డి




2లో

- తెలంగాణ ప్రయోజనాలపై రాజీపడేది లేదన్న సీఎం రేవంత్
- నీటి సమస్యలపై అసెంబ్లీలో చర్చకు రావాలని కేసీఆర్‌కు సూచన
- కాళేశ్వరం ప్రాజెక్టును వృథాగా పోనివ్వమని స్పష్టం
- రెండేళ్లలో పెండింగ్ ప్రాజెక్టులన్నీ పూర్తి చేస్తామని హామీ
- దేవాదుల భూసేకరణకు రూ. 600 కోట్లు కేటాయిస్తామని ప్రకటన
- బీఆర్ఎస్ పదేళ్ల పాలనలో ప్రాజెక్టులు పూర్తి చేసి ఉంటే
- భూసేకరణ కోసం జూన్ 2 లోగా రూ. 600 కోట్లు మంజూరు చేస్తామం
- కాళేశ్వరం ప్రాజెక్టుపై రూ.1.10 లక్షల కోట్లు ఖర్చు చేసి, ఇతర ప్రాజెక్టులను నిర్లక్ష్యం

తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి.. బీఆర్ఎస్ అధినేత కేసీఆర్, మాజీ మంత్రి హరీశ్ రావు చేస్తున్న ఆరోపణలను తీవ్రంగా ఖండించారు. పొరుగు రాష్ట్రమైన ఆంధ్రప్రదేశ్‌కు నదీ జలాలను మళ్లించేందుకు తాను మద్దతిస్తున్నానంటూ

## శ్రీవారి భక్తులకు బిగ్ అలర్ట్.. ఆ 5 రోజుల పాటు ఆర్జిత సేవలు రద్దు!

తెప్పోత్సవాల కారణంగా కొన్ని సేవలు రద్దు
వివరాల కోసం పూర్తి కథనం చదవండి
ఫిబ్రవరి 28న, మార్చి 01, 02వ తేదీల్లో ఆర్జిత బ్రహ్మోత్సవం, సహస్రదీపాలంకార సేవలను టీటీడీ రద్దు చేసినట్లు అడిషనల్ ఈఓ చెప్పారు



తిరుమలలో ఫిబ్రవరి 26 నుండి మార్చి 2 వరకు జరిగే సాలకట్ల తెప్పోత్సవాలకు టీటీడీ విస్తృత ఏర్పాట్లు చేసింది. ఐదు రోజుల పాటు జరిగే ఉత్సవాల్లో శ్రీరామచంద్రమూర్తి, శ్రీకృష్ణస్వామి, శ్రీదేవి భూదేవి సమేత మలయప్పస్వామి వారు తెప్పలపై భక్తులకు దర్శనమిస్తారు. తెప్పోత్సవాల కారణంగా కొన్ని సేవలు రద్దు చేస్తున్నట్టు టీటీడీ పేర్కొంది. వివరాల కోసం పూర్తి కథనం చదవండి. తిరుమలలో ఈ నెల 26 నుండి మార్చి 2 - మిగతా 2 లో

## తెలంగాణలో జనసేన పార్టీ బలోపేతం పవన్ కళ్యాణ్ కీలక నిర్ణయం



2లో

- పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమం ప్రారంభించనున్నట్లు వెల్లడి
- ఈ నెల 26 నుంచి 'ఉద్యమి' సభ్యత్వ నమోదు కార్యక్రమం
- జనసేన పార్టీ ఉపాధ్యక్షులు బొంగునూరి మహేందర్, తెలంగాణ రాష్ట్ర ఇన్‌ఛార్జ్
- జిల్లాలు, లోక్ సభ సభ్యుల వారీగా ఇన్‌ఛార్జుల నియామకం
- ఈ నేపథ్యంలో తెలంగాణలో పార్టీని 'ఉద్యమి' సభ్యత్వ నమోదు
- ఏర్పడిన మూడు కార్పొరేషన్‌లకు వేర్వేరు ఇన్‌ఛార్జులను నియమించారు

జనసేన పార్టీ అధినేత పవన్ కల్యాణ్ తెలంగాణలో క్షేత్రస్థాయిలో పార్టీని బలోపేతం చేసేందుకు కీలక నిర్ణయం తీసుకున్నారు. ఇందులో భాగంగా పార్టీ సభ్యత్వ కార్యక్రమాన్ని ప్రారంభించనున్నట్లు

## తన పేరుతో సంస్థల ఏర్పాటుపై స్పందించిన కేటీఆర్




- కేటీఆర్ సేవా సమితి, కేటీఆర్ సేవ పేరుతో కార్యకలాపాలు
- తన పేరుతో ఎలాంటి సంస్థల నిర్వహణకు అనుమతి లేదని స్పష్టీకరణ
- ఎవరైనా పని చేయాలనుకుంటే బీఆర్ఎస్ పార్టీలో కలిసి పని చేయాలని సూచన

తన పేరుతో కొంతమంది సంస్థలను ఏర్పాటు చేసినట్లు వచ్చిన వార్తలపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ స్పందించారు. - మిగతా 2 లో

# పనితీరు ఆధారంగా ఉద్యోగులకు వెయిటేజ్

### సీఎం చంద్రబాబు కొత్త విధానం....



2లో

- ఉత్తమ పనితీరు కనబరిచే వారికి అభినందన లేఖలు పంపాలని సీఎం ఆదేశం
- రెవెన్యూ శాఖకు ఉన్న చెడ్డపేరు పోవాలి, ఫ్రెష్ లుక్ తీసుకురావాలని దిశానిర్దేశం
- ఆసుపత్రుల్లో డాక్టర్ల కొరత లేకుండా చూడాలని, పారిశుద్ధ్యంపై దృష్టి పెట్టాలని సూచన
- టెక్నాలజీ ఆధారిత సేవలపై ప్రజలకు అవగాహన కల్పించేందుకు ప్రత్యేక కార్యాచరణ

ప్రభుత్వ యంత్రాంగంలో జవాబుదారీతనం పెంచడంతో పాటు, ఉద్యోగుల్లో నూతనోత్సాహం నింపే దిశగా ముఖ్యమంత్రి చంద్రబాబు కీలక నిర్ణయం తీసుకున్నారు. ఇకపై ఉద్యోగుల

## సినీ ఇండస్ట్రీలో మరోసారి కలకలం రేపిన వర్మ



- వర్మ వర్సెస్ యష్ అభిమానులు: బాక్సాఫీస్ యుద్ధానికి ముందే సోషల్ మీడియాలో సెగలు!
- 'టాక్సిక్', 'ధురంధర్-2' సినిమాలను ఉద్దేశించి వ్యాఖ్యలు
- క్రూర సత్యాల పేరుతో వర్మ చేసిన వ్యాఖ్యలపై యష్ అభిమానుల మండిపాటు

వివాదాలకు కేరాఫ్ అడ్రస్ అయిన దర్శకుడు రామ్ గోపాల్ వర్మ మరోసారి సినీ ఇండస్ట్రీలో కలకలం రేపారు. రాకింగ్ స్టార్ యష్ నటిస్తున్న - మిగతా 2 లో




## ఎమ్మెల్యే మాధవరం ఆరోపణలను ఖండించిన హైడ్రా

- సున్నం చెరువు ఎఫ్‌టీఎల్ సరిహద్దులు మారబోవని చెప్పిన హైడ్రా
- ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు ఆరోపణల్లో నిజం లేదని స్పష్టీకరణ
- 2014లో నిర్ధారించిన హద్దుల ప్రకారమే అభివృద్ధి పనులు జరుగుతున్నాయి
- పేదలకు అన్యాయం, పెద్దలకు రక్షణ కల్పించే ఉద్దేశం లేదని స్పష్టత

మాదాపూర్‌లోని సున్నం చెరువు పూర్తిస్థాయి నీటిమట్టం (ఎఫ్‌టీఎల్) సరిహద్దుల్లో ఎలాంటి మార్పులు చేయడం లేదని హైడ్రా స్పష్టం చేసింది. చెరువు ఎఫ్‌టీఎల్ హద్దులను మార్చి అభివృద్ధి పనులు చేపడుతున్నారంటూ - మిగతా 2 లో

# సంపాదకీయం

## పులిని బతకనివ్వండి!



రక్తం మరిగిన పులి.. క్రూరంగా ప్రవర్తిస్తున్న పులి.. మనుషుల వెంట పడుతున్న పులి.. పశువులను చంపుతున్న పులి.. ప్రమాదకారిగా మారిన పులి... ఇలా రకరకాల పదాలు మనకీమధ్య సోషల్ మీడియాలో బాగా వినిపిస్తున్నాయి. ఈ పదాల వెనక ఎంత వాస్తవం ఉంది? ఒక కుక్కను చంపాలనుకున్నప్పుడు దాన్ని పిచ్చిదని ముద్ర వేస్తే చంపడం సులభమవుతుంది. పెద్దపులి పరిస్థితి కూడా ఇలాగే తయారైందనిపిస్తున్నది. వాటి ఆవాసాలు ధ్వంసమైపోయి అడివంటూ మిగలక పోయేసరికి దిక్కుతోచక వందల కిలోమీటర్లు నడిచి, తలదాచుకునే చోటు కోసం వెతుక్కుంటూ వస్తున్నాయి. తినడానికి తిండి లేక కాలే కడుపుతో అడవిని వెతుక్కుంటూ గ్రామాల వైపు నడిచి వస్తున్నాయి. వాటి ప్రయాణం మధ్యలో తగిలే జనావాసాలు, పంట పొలాలు, మానవ సంచారం... వాటిని మరింత ఆందోళనకు, భయానికి గురిచేస్తున్నాయి. మనిషి శాకాహారం తినగలిగి కూడా రోజూ కోట్ల కొద్దీ కోళ్లు, మేకలను తన ఆహారం కోసం హతమారుస్తున్నాడు. మాంసాహార జీవి అయిన పెద్దపులి మాత్రం ఏం చేస్తుంది?! ఆకలి తీర్చుకోవడానికి, తనకు ఎదురైన జంతువులను వేటాడుతున్నది. తిరిగి తన ప్రయాణాన్ని కొనసాగిస్తున్నది. మనిషి తనకు హఠాత్తుగా ఎదురుపడితేనో లేదా తనకు హాని చేయజూస్తేనో ఆత్మరక్షణార్థం ఎదురు దాడి చేయడానికి ప్రయత్నిస్తున్నది. రోజురోజుకూ అటవీ విస్తీర్ణం తగ్గిపోతుంటే, అడవులన్నీ పోడుగా మారిపోతుంటే, వేటగాళ్లు అడవిలో ఉచ్చులు పెట్టి విచ్చలవిడిగా అటవీ ప్రాణుల్ని చంపి తింటుంటే పులులకు తినడానికి తిండి లేక సంచారం మొదలుపెట్టాయి. ఆహార పిరమిడ్‌లో పై భాగంలో పులి ఉంటుంది, అది బతికితేనే అడవి చల్లగా ఉంటుంది, అడవిలో సమతుల్యత ఉంటుంది. పర్యావరణం నిలబడుతుంది. అలాంటి అడవుల్ని రోజురోజుకూ ధ్వంసం చేస్తూ కొంత మంది ఆ భూముల్ని ఆక్రమిస్తుంటే ఒక మంత్రేమో, ఆ భూములకు పట్టాలిస్తాను అంటాడు! అటవీ శాఖ మంత్రేమో అడవులు నరక వద్దంటాడు. ఒకే ప్రభుత్వంలో ద్వంద్వ వైఖరి ఇది. మనం తరచూ చూస్తున్న చోద్యమే!మహారాష్ట్రలోని తడోబా, ముఖ్యంగా తిప్పేశ్వర్ అటవీ ప్రాంతాల వరకు మనం వెళ్లి చూడగలిగితే అక్కడ పెరుగుతున్న రిసార్టులతో పాటు గ్రామాలకు గ్రామాలే అడవిని ఆక్రమిస్తున్న వైనం మనకు కనిపిస్తుంది. తిప్పేశ్వర్ కేవలం 150 చదరపు కిలోమీటర్ల విస్తీర్ణంలో ఉన్న చిన్న అడవి. అక్కడ ఈ పెద్దపులులు తలదాచుకోవడానికి ప్రయత్నిస్తున్నాయి. నానాటికీ కుంచించుకుపోతున్న అడవితో వాటికి నిలువనీడ లేక ప్రాదేశిక తగాదాలతో వాటిలో అవి పోరాటాలు చేసి, ఓడిన పులులు తాము తల దాచుకునే స్థలం కోసం వలసబాట పడుతున్నాయి. వందల కిలోమీటర్లు ప్రయాణించినా అవి బతకడానికి అడవంటూ మిగిలితే కదా! ఒక పులి 600 కిలోమీటర్లు ప్రయాణించి రాజమండ్రి పరిసరాలకు చేరుకున్న వైనం మీరు వినే ఉంటారు! సురక్షితంగా మత్తు ఇంజక్షన్ ఇచ్చి ఆ పులిని విశాఖ జూకు తరలించిన విషయం విని సంతోషించాను. ఎందుకంటే దాన్ని రక్తం మరిగిన పులి అనో.. ప్రమాదకారి అనో ముద్ర వేసి చంపలేదు. ఇప్పుడు పడుతున్న ఆందోళన అంతా జనగామ, సిద్దిపేట ప్రాంతాల్లో తిరుగుతున్న పులి గురించి. దానినే ఇష్టం వచ్చినట్టు సోషల్ మీడియాలో ప్రమాదకారి అని, రక్తం మరిగిన పులి అని రకరకాలుగా ఆకతాయితనంతో దుష్ప్రచారం చేస్తున్నారు. ఒకసారి ఆ పులిని ప్రమాదకారిగానో లేదా మనుషుల్ని తినేదిగానో ముద్ర వేస్తే దాని కథ ముగిసిపోయినట్టే! మత్తు తూటాతో నిద్రపుచ్చి పెద్దపులిని సంరక్షించాల్సిన చేతులే, దాన్ని పట్టుకోవడం మా వల్ల కాదు అని చేతులెత్తేస్తే... రేపు జరగబోయేది ఇదే!ఈ మధ్య మహారాష్ట్ర అసెంబ్లీలోనైతే ఒక మంత్రి చిరుత పులి వేషంలో వచ్చి, 'అవి జన జీవనానికి ఆటంకం కలిగిస్తున్నాయి, వాటిని చంపేయండి' అని బహిరంగంగా అనడం ఆందోళనకరం. నిజంగా వాటిపై ఏదో ఒక ముద్ర వేసి చంపే హక్కు మనిషికి ఉందా? ఈ భూమిపై ప్రతి ప్రాణికి మనిషితో సమానంగా బతికే హక్కు ఉంది. కానీ మనిషి ఏదో ఒక ముద్ర వేసి వాటిని చంపజూడడం ఎంతవరకు న్యాయం? వాటి నోటికాడి కూడు లాగేసుకుంటూ వాటి ఆవాసాలను ధ్వంసం చేశాక ఆ అసహాయ జీవులు మాత్రం ఏం చేస్తాయి? వీధి కుక్కలు, కోతుల గురించి మాట్లాడే జంతు ప్రేమికుల గొంతు, పులి పట్ల ఎందుకు మూగబోయింది? కుక్కలు, కోతులు మాత్రమే జంతువులా? మనిషి వల్ల రోజూ అనేక రకాల జీవజాతులు శాశ్వతంగా కాలగర్భంలో కలిసిపోతున్నాయి. పులి ఠీవీకి, రాజసానికి, అందమైన మేని ఛాయకు పెట్టింది పేరు. అన్నిటికంటే ముఖ్యంగా స్వేచ్ఛకు ప్రతీక. దానిని జూలలో సంరక్షణ పేరిట బంధించకండి. స్వేచ్ఛగా అడవులలో తిరగనివ్వండి. పులి అడుగుల సవ్వడి వినిపించని అడవులు శ్మశానంతో సమానం. ఆ అందమైన జంతువును బతకనివ్వండి. అడవిని సంరక్షించాలని, జంతువుల్ని రక్షించాలని కలలు కని ఫారెస్ట్ ఆఫీసర్లుగా మారిన నిజాయితీ గల అటవీశాఖ ఉద్యోగులకు ఆయుధాలు ఇవ్వండి, అడవుల విస్తీర్ణాన్ని కాపాడండి. కవ్వాల్, నల్లమల అడవుల్లో పులిగర్జన వినిపించనీయండి!!

## ఈపీఎఫ్ఓ ఖాతాదారులకు శుభవార్త... ఆ డబ్బు నేరుగా బ్యాంక్ అకౌంట్లోకి!

**మొదటిపేజీ తరువాయి** – (ఇన్ఆపరేటివ్) ఉన్నాయని, వాటిలో మొత్తం రూ.10,903 కోట్లు ఉన్నాయని అధికారులు గుర్తించారు. మూడేళ్లకు పైగా ఎలాంటి లావాదేవీలు జరగని ఖాతాలను నిరుపయోగంగా పరిగణిస్తారు. వీటిలో కొన్ని ఖాతాలు 20 ఏళ్లకు పైబడినవి కూడా ఉన్నాయి. ఈ కొత్త విధానాన్ని అమలు చేయడానికి త్వరలోనే పైలట్ ప్రాజెక్టును ప్రారంభించనున్నారు. తొలి దశలో భాగంగా, 7.11 లక్షల ఖాతాదారులకు ఈ సౌకర్యం అందుబాటులోకి వస్తుంది. ముఖ్యంగా రూ.1,000 లోపు మొత్తాలు ఉన్న ఖాతాలకు ప్రాధాన్యం ఇవ్వనున్నారు. ఈపీఎఫ్ఓ వద్ద ఉన్న ఆధార్ అనుసంధానిత బ్యాంకు ఖాతా వివరాల ఆధారంగా ఈ మొత్తాన్ని ఆటోమేటిక్‌గా జమ చేస్తారు. దీనివల్ల డాక్యుమెంట్ల సమర్పణ భారం తప్పుతుంది. పైలట్ ప్రాజెక్టు విజయవంతమైన తర్వాత, మిగిలిన 25 లక్షల ఖాతాదారులకు కూడా ఈ ఆటోమేటిక్ రీఫండ్ విధానాన్ని విస్తరించాలని ప్రభుత్వం యోచిస్తోంది. చిన్న మొత్తాల కోసం కూడా క్లెయిమ్ ప్రక్రియను సులభతరం చేసి, ఉద్యోగులకు ఆర్థికంగా ఊరట కల్పించడమే ఈ నిర్ణయం ముఖ్య ఉద్దేశం.ది

## ఎమ్మెల్యే మాధవరం ఆరోపణలను ఖండించిన హైడ్రా

**మొదటిపేజీ తరువాయి** – కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు చేసిన ఆరోపణలను తీవ్రంగా ఖండించింది. చెరువు అభివృద్ధి పనులను అత్యంత శాస్త్రీయంగా, పారదర్శకంగా చేపడుతున్నామని, ఇందులో ఎవరికీ అనుమానాలు అవసరం లేదని ఒక ప్రకటనలో పేర్కొంది. సున్నం చెరువు ఎఫ్‌టీఎల్‌ను 2014 మే నెలలోనే నిర్ధారించారని, ఆ సరిహద్దుల మేరకే ప్రస్తుతం పనులు చేపడుతున్నామని హైడ్రా వివరించింది. ఈ పనుల్లో పేదలకు అన్యాయం చేయడం గానీ, పెద్దలను కాపాడటం గానీ జరగడం లేదని తేల్చిచెప్పింది. ఒకప్పుడు ఆక్రమణలకు గురై కేవలం 14 ఎకరాలకు కుచించుకుపోయిన ఈ చెరువును, 2014లో ఇరిగేషన్ శాఖ నిర్ధారణ ప్రకారం 31 ఎకరాలకు విస్తరించిన విషయాన్ని గుర్తుచేసింది. ఇరిగేషన్, రెవెన్యూ వంటి సంబంధిత శాఖల సమన్వయంతోనే ఎఫ్‌టీఎల్ నిర్ధారణ ప్రక్రియ అత్యంత పారదర్శకంగా జరిగిందని తెలిపింది. సోమవారం సున్నం చెరువును సందర్శించిన ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావుకు, అక్కడే ఉన్న ఇరిగేషన్ అధికారులు వాస్తవాలను వివరించారని హైడ్రా పేర్కొంది. 2014లో ఇరిగేషన్ శాఖ నిర్ణయించిన జియో కో-ఆర్డినేట్స్ (అక్షాంశాలు, రేఖాంశాలు) ప్రకారమే ఎఫ్‌టీఎల్ సరిహద్దులను గుర్తించి అభివృద్ధి పనులు చేపడుతున్నామని స్పష్టం చేసింది. చెరువు ఎఫ్‌టీఎల్ సరిహద్దులు శాశ్వతమైనవని, వాటిని మార్చే ప్రసక్తే లేదని హైడ్రా తన ప్రకటనలో పునరుద్ఘాటించింది. ఈ విషయంలో అనవసర అపోహలు సృష్టించవద్దని కోరింది. చెరువు అభివృద్ధికి అందరూ సహకరించాలని విజ్ఞప్తి చేసింది.

## సినీ ఇండస్ట్రీలో మరోసారి కలకలం రేపిన వర్మ

**మొదటిపేజీ తరువాయి** – 'టాక్సిక్', ఆదిత్య ధర్ తెరకెక్కిస్తున్న 'ధురంధర్-2' చిత్రాల మధ్య జరగబోయే బాక్సాఫీస్ పోరును ఉద్దేశించి ఆయన చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు ఇండస్ట్రీలో హాట్ టాపిక్‌గా మారాయి. ఈ రెండు సినిమాల పోటీని 'డేవిడ్ వర్సెస్ గోలియత్' యుద్ధంతో పోల్చిన ఆర్జీవీ, భారీ బడ్జెట్‌ల కంటే కథలోని తెలివితేటలే గెలుస్తాయని తనదైన శైలిలో విశ్లేషించారు. అయితే 'టాక్సిక్' వంటి మాస్ సినిమాలు ప్రేక్షకులను మూర్ఖులుగా భావిస్తాయని, అదే 'ధురంధర్-2' వంటి చిత్రాలు మెదడుకు పని చెబుతాయని ఆయన చేసిన కామెంట్స్ తీవ్ర దుమారాన్ని రేపాయి. సినిమా మేకింగ్‌లో ఉండే 'క్రూర సత్యాల' పేరుతో వర్మ చేసిన విమర్శలు కన్నడ సినీ అభిమానుల్లో అగ్గి రాజేశాయి. వందల కోట్ల బడ్జెట్‌తో హీరోలను దేవుళ్లుగా చూపించడం, ఫిజిక్స్‌కు సంబంధం లేని ఫైట్లు, చెవులు పగిలే బ్యాక్‌గ్రౌండ్ మ్యూజిక్‌తో ఈలలు వేయించడాన్ని ఆయన తప్పుబట్టారు. ముఖ్యంగా 'కేజీఎఫ్-2' వంటి సినిమాలు మాస్‌లోని 'డంబ్‌నెస్'ను టార్గెట్ చేశాయని, కానీ తక్కువ బడ్జెట్‌తో వచ్చి భారీ వసూళ్లు సాధించిన 'ధురంధర్' ప్రేక్షకులు మేధావులని నిరూపించిందని ఆయన పేర్కొన్నారు. ఈ వ్యాఖ్యలతో ఆగ్రహించిన యష్ అభిమానులు సోషల్ మీడియాలో వర్మపై విమర్శల వర్షం కురిపిస్తున్నారు. వివాదం ముదరడంతో వెంటనే స్పందించిన ఆర్జీవీ, 'రాక్షసులందరికీ నా సమాధానం ఇదే' అంటూ మరో పోస్ట్‌తో క్లారిటీ ఇచ్చారు. తాను కేవలం రెండు రకాల సినిమా శైలుల మధ్య ఉన్న వ్యత్యాసాన్ని మాత్రమే చెప్పానని, ఏ ఒక్కరినీ వ్యక్తిగతంగా కించపరచడం తన ఉద్దేశం కాదని స్పష్టం చేశారు. అంతేకాకుండా మార్చి 19న థియేటర్లలో లైట్లు ఆరిపోయినప్పుడు అసలు సిసలు 'భారతీయ సినిమా' ఏదో తేలిపోతుందని వ్యాఖ్యానించారు. వర్మ వివరణతో ప్రస్తుతానికి వివాదం సద్దుమణిగినట్లు కనిపిస్తున్నా, బాక్సాఫీస్ వద్ద మాత్రం పోటీ రసవత్తరంగా మారనుంది.

# నీటి హక్కులపై రాజీ ప్రసక్తే లేదు: సీఎం రేవంత్ రెడ్డి

**మొదటిపేజీ తరువాయి** – చేస్తున్న విమర్శల్లో వాస్తవం లేదని స్పష్టం చేశారు. రాష్ట్ర నీటి హక్కుల విషయంలో ఎట్టి పరిస్థితుల్లోనూ రాజీ పడే ప్రసక్తే లేదని ఉద్ఘాటించారు. ఆదివారం ములుగు జిల్లాలో దేవాదుల ప్రాజెక్టుపై జరిగిన సమీక్షా సమావేశంలో సీఎం ఈ వ్యాఖ్యలు చేశారు. నీటి సమస్యలపై చౌకబారు ఆరోపణలు చేస్తూ ప్రజలకు సంబంధించిన అంశాలను రాజకీయం చేయవద్దని బీఆర్ఎస్ నేతలకు హితవు పలికారు. అవసరమైతే తాము పొరుగు రాష్ట్రాలతో చర్చిస్తామని, కానీ తెలంగాణ ప్రయోజనాలను కాపాడటంలో వెనకడుగు వేయబోమని అన్నారు. గోదావరి జలాల అంశంపై బడ్జెట్ సమావేశాల్లో చర్చించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని, కేసీఆర్, హరీశ్ రావు తమ విలువైన సలహాలు ఇవ్వాలని సూచించారు. బీఆర్ఎస్ పదేళ్ల పాలనలో ప్రాజెక్టులు పూర్తి చేసి ఉంటే ఈ వివాదాలు ఉండేవి కావని సీఎం చురకలంటించారు. కాళేశ్వరం ప్రాజెక్టుపై రూ.1.10 లక్షల కోట్లు ఖర్చు చేసి, ఇతర ప్రాజెక్టులను నిర్లక్ష్యం చేశారని విమర్శించారు. మేడిగడ్డ బ్యారేజీ కుంగిపోవడంతో కాళేశ్వరం నుంచి నీటిని లిఫ్ట్ చేయలేని పరిస్థితి నెలకొందన్నారు. "కాళేశ్వరం వారి సొంత ఆస్తి కాదు. అది ప్రజల డబ్బు. దాన్ని వృథాగా పోనివ్వం. తిరిగి వినియోగంలోకి తెస్తాం" అని రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. ఈ ప్రాజెక్టుపై ఇప్పటికే నిపుణుల కమిటీని ఏర్పాటు చేశామని, భవిష్యత్తులో ఎలాంటి నష్టం జరగకుండా జాగ్రత్తలు తీసుకుంటామని తెలిపారు. నిధుల కొరత ఉన్నప్పటికీ, రెండేళ్లలో రాష్ట్రంలోని పెండింగ్ ప్రాజెక్టులన్నింటినీ పూర్తిచేస్తామని హామీ ఇచ్చారు. దేవాదుల ప్రాజెక్టు అంచనా వ్యయం రూ. 6,000 కోట్ల నుంచి రూ. 18,500 కోట్లకు పెరిగిందన్నారు. భూసేకరణ కోసం జూన్ 2 లోగా రూ. 600 కోట్లు మంజూరు చేస్తామని ప్రకటించారు. అన్ని ప్రాజెక్టుల భూసేకరణకు ప్రత్యేక కార్పస్ ఫండ్ ఏర్పాటు చేసి, గ్రీన్ ఛానల్ ద్వారా పరిహారం అందిస్తామని భరోసా ఇచ్చారు. ఈ సమీక్షా సమావేశంలో మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, సీతక్క, ఎంపీ బలరాం నాయక్, స్థానిక ఎమ్మెల్యేలు పాల్గొన్నారు.

## తన పేరుతో సంస్థల ఏర్పాటుపై స్పందించిన కేటీఆర్

**మొదటిపేజీ తరువాయి** – తెలంగాణలో 'కేటీఆర్ సేవా సమితి', 'కేటీఆర్ సేన' పేరుతో కొన్ని సంస్థలు కార్యకలాపాలు చేపడుతుండటంపై ఆయన స్పందించారు. తన పేరుతో ఎలాంటి సంస్థల నిర్వహణకు అనుమతి లేదని వెల్లడించారు. అలాంటి వాటిని ఎట్టి పరిస్థితుల్లో ప్రోత్సహించేది లేదని స్పష్టం చేశారు. తన పేరుతో కార్యకలాపాలు నిర్వహించే సంస్థలకు ఎలాంటి గుర్తింపు, అనుమతి లేదనే విషయం అందరూ గుర్తించాలని అన్నారు. ఎవరైనా పనిచేయాలనుకుంటే కచ్చితంగా బీఆర్ఎస్ పార్టీ పరిధిలోనే చేయాలని కేటీఆర్ స్పష్టం చేశారు. తన పేరుతో పలు సంస్థల ద్వారా చేస్తున్న కార్యక్రమాలను నిలిపివేయాలని, తనపై అభిమానం ఉన్నవాళ్లు బీఆర్ఎస్ పార్టీతో కలిసి పనిచేయాలని సూచించారు.

## శ్రీవారి భక్తులకు బిగ్ అలర్ట్.. ఆ 5 రోజుల పాటు ఆర్జిత సేవలు రద్దు!

**మొదటిపేజీ తరువాయి** – సాలకట్ల తెప్పోత్సవాలకు టీటీడీ విస్తృత ఏర్పాట్లుచేస్తోంది. ఇందులో భాగంగానే శ్రీవారి పుష్కరిణిలో తెప్పోత్సవాల ట్రయల్ రన్ నిర్వహించింది. ఈ సందర్భంగా టీటీడీ అదనపు ఈవో వెంకయ్య చౌదరి ఏర్పాట్లను పరిశీలించారు. తెప్పోత్సవాలకు తెప్పలను పూర్తిగా సిద్ధం చేసామన్నారు. ఇంజినీరింగ్, విద్యుత్, ఆలయ అధికారులతో కలిసి తెప్ప సామర్థ్యాన్ని పరిశీలించినట్లు చెప్పారు.

**ఐదు రోజుల్లో దర్శనం ఇలా**

ఐదు రోజుల పాటు తిరిగే శ్రీవారి తెప్పోత్సవాల్లో తొలిరోజు శ్రీ సీత లక్ష్మణ ఆంజనేయ సమేతంగా శ్రీరామచంద్ర మూర్తి, రెండో రోజు రుక్మిణీ సమేత శ్రీకృష్ణస్వామి వారు తెప్పలపై విహరిస్తారని అడిషనల్ ఈవో వెంకయ్య చౌదరి వివరించారు. చివరి మూడు రోజులు శ్రీదేవి, భూదేవి సమేత మలయప్పస్వామివారు తెప్పలపై భక్తులకు దర్శనమి స్తారన్నారు. మొదటి మూడు రోజులు మూడు సార్లు, 4వ రోజు ఐదు సార్లు, చివరిరోజు ఏడు సార్లు తెప్పలపై ఉత్సవమూర్తులు విహరించి భక్తులను అనుగ్రహిస్తారని చెప్పారు. తెప్పోత్సవాల కారణంగా ఫిబ్రవరి 26, 27 తేదీల్లో సహస్ర దీపాలంకార సేవ, ఫిబ్రవరి 28న, మార్చి 01, 02వ తేదీల్లో ఆర్జిత బ్రహ్మోత్సవం, సహస్రదీపాలంకార సేవలను టీటీడీ రద్దు చేసినట్లు అడిషనల్ ఈఓ చెప్పారు.

## తెలంగాణలో జనసేన పార్టీ బలోపేతం.. పవన్ కల్యాణ్ కీలక నిర్ణయం



**మొదటిపేజీ తరువాయి** – జనసేన తెలంగాణ విభాగం ప్రకటన విడుదల చేసింది. సభ్యత్వ నమోదు కార్యక్రమం కోసం ప్రత్యేక కమిటీని ఏర్పాటు చేసింది. జనసేన పార్టీ 'ఉద్యమి' సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ఈ నెల 26వ తేదీ నుంచి దేశవ్యాప్తంగా నిర్వహించాలని పవన్ కల్యాణ్ నిర్ణయించారు. ఈ నేపథ్యంలో తెలంగాణలో పార్టీని 'ఉద్యమి' సభ్యత్వ నమోదు కార్యక్రమం ద్వారా క్షేత్రస్థాయిలో బలంగా తీసుకెళ్లి, సంస్థాగతంగా బలోపేతం చేయడానికి జిల్లాలవారీగా కొంతమంది నాయకులకు ఇన్‌ఛార్జ్ బాధ్యతలను అప్పగించారు. గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో నూతనంగా ఏర్పడిన మూడు కార్పొరేషన్‌లకు వేర్వేరు ఇన్‌ఛార్జులను నియమించారు. జనసేన పార్టీ ఉపాధ్యక్షులు బొంగునూరి మహేందర్, తెలంగాణ రాష్ట్ర ఇన్‌ఛార్జ్ నేమూరి శంకర్ గౌడ్, పార్టీ నాయకులు రాధారాం రాజలింగం, కావ్య మండపాక, శిరీష పొన్నూరి రాష్ట్రస్థాయిలో పర్యవేక్షిస్తారని ఆ ప్రకటనలో జనసేన పార్టీ తెలిపింది. ఆయా పార్లమెంట్ పరిధిలో సభ్యత్వ నమోదు కార్యక్రమాల బాధ్యతను రసువుకు నాయకులకు అప్పగించారు.

# పనితీరు ఆధారంగా ఉద్యోగులకు వెయిటేజ్... సీఎం చంద్రబాబు కొత్త విధానం

పనితీరు ఆధారంగా వారికి వెయిటేజ్ ఇవ్వాలని, ఉత్తమ పనితీరు కనబరిచే వారిని గుర్తించి ప్రభుత్వం తరఫున అభినందన లేఖలు పంపాలని ఆదేశించారు. ప్రజలకు ప్రభుత్వ సేవలను మరింత సులభతరం చేయడమే లక్ష్యంగా సోమవారం ఆర్టీజీఎస్ నుంచి వివిధ శాఖల ఉన్నతాధికారులతో ఆయన సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఉద్యోగుల పనితీరును ప్రోత్సహించే ఈ నూతన విధానాన్ని ప్రకటించారు. క్షేత్రస్థాయిలో ప్రజల మన్ననలు పొందుతూ, అంకితభావంతో పనిచేస్తున్న సిబ్బందిని గుర్తించడం వల్ల వారిలో ఆత్మవిశ్వాసం పెరుగుతుందని సీఎం అభిప్రాయపడ్డారు. పనితీరు సరిగా లేని వారిని గుర్తించి ప్రేరణ కల్పించడంతో పాటు, బాగా పనిచేస్తున్న వారిని ప్రశంసించడం ద్వారా ఉద్యోగుల్లో ఆరోగ్యకరమైన పోటీతత్వం పెరుగుతుందని ఉన్నతాధికారులు సైతం ఏకీభవించారు. "ప్రతి నెలా ఉత్తమ పనితీరు కనబరిచే ఉద్యోగులను గుర్తించి, వారికి అభినందన లేఖలు పంపాలి. ఈ ప్రశంసలను వారి సర్వీస్ రికార్డులలో కూడా నమోదు చేయాలి. ఇది వారి కెరీర్‌కు దోహదపడుతుంది," అని సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు. ఈ విధానం ప్రభుత్వ ఉద్యోగులను అభినందించడంలో ఒక కొత్త అధ్యాయమని, దీని ద్వారా పాలనలో మరింత సానుకూల మార్పు వస్తుందని అధికారులు పేర్కొన్నారు.

**ఆసుపత్రులు, దేవాలయాలపై ప్రత్యేక దృష్టి**

వైద్యారోగ్యం, దేవదాయ శాఖల పనితీరుపై సమీక్షిస్తూ సీఎం పలు కీలక సూచనలు చేశారు. "ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల నుంచి బోధనాసుపత్రుల వరకు అన్ని స్థాయిల్లో పారిశుద్ధ్యానికి అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలి. నిర్లక్ష్యంగా వ్యవహరించే ఔట్‌సోర్సింగ్ ఏజెన్సీలను బాధ్యులను చేయండి. పారిశుద్ధ్యం, వైద్య పరికరాల నిర్వహణపై ఆసుపత్రుల అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్లకు పూర్తి బాధ్యత అప్పగించాలి. ఏ ఆస్పత్రిలోనూ వైద్యుల కొరత ఉండకూడదు. అవసరమైన చోట తక్షణం నియామకాలు చేపట్టేలా కలెక్టర్లతో సమన్వయం చేసుకోండి" అని వైద్యారోగ్య శాఖ అధికారులను ఆదేశించారు. అలాగే, దేవాలయాల్లో భక్తులకు సౌకర్యాలు మెరుగుపరచాలని, ఆధ్యాత్మిక వాతావరణం ఉండేలా చూడాలని దేవదాయ శాఖ అధికారులకు సూచించారు.

**రెవెన్యూకు ఫ్రెష్ లుక్.. టెక్నాలజీతో అవగాహన**


రెవెన్యూ శాఖ పనితీరుపై సీఎం చంద్రబాబు తీవ్రంగా స్పందించారు. "రెవెన్యూ శాఖకు ఉన్న చెడ్డపేరు పోవాలి. గతంతో పోల్చుకుంటే స్పష్టమైన మార్పు కనిపించాలి. ఈ శాఖకు ఒక ఫ్రెష్ లుక్ తీసుకురావాల్సిన అవసరం ఉంది. రీ-సర్వేతో భూ వివాదాలకు శాశ్వత పరిష్కారం లభించాలి. రెవెన్యూ సేవలను పూర్తిగా ఆటోమేషన్ పరిధిలోకి తెస్తాం. ఎవరైనా అవినీతికి పాల్పడితే ఏసీబీని రంగంలోకి దించాల్సి వస్తుంది. సరిగా పనిచేయని తహసీల్దార్లను పక్కనపెట్టే పరిస్థితి తెచ్చుకోవద్దు" అని హెచ్చరించారు. అదేవిధంగా, తాగునీటి సరఫరాలో నాణ్యతను కాపాడాలని, ఎప్పటికప్పుడు నీటి నమూనాలను పరీక్షించాలని ఆదేశించారు. ల్యాబ్‌లు అందుబాటులో లేని ప్రాంతాల్లో మొబైల్ ల్యాబ్‌లను ఏర్పాటు చేయాలన్నారు. రోడ్డు ప్రమాదాలపై ఆడిట్ నిర్వహించి, నివారణ చర్యలు చేపట్టాలని రవాణా శాఖకు సూచించారు. ప్రభుత్వం టెక్నాలజీ సాయంతో అందిస్తున్న సేవలపై ప్రజలకు విస్తృత అవగాహన కల్పించేందుకు మీ-సేవ కేంద్రాలు, డ్వాక్రా సంఘాల ద్వారా ప్రత్యేక కార్యాచరణ రూపొందించాలని సీఎం ఆదేశించారు. ఈ సమీక్షలో రెవెన్యూ, వైద్యారోగ్యం, దేవదాయ, రవాణా, పట్టణాభివృద్ధి తదితర శాఖల ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# భారతదేశంలోనే కాదు.. ఈ దేశాల్లోనూ వినాయకుడికి ఆలయాలు ఉన్నాయ్..!

భారతదేశంలోని అతిపెద్ద పండుగలలో వినాయక చవితి ఒకటి. విజ్ఞానం, విజయం, అదృష్టానికి వినాయకుడు ఆదిదైవం. పనిలో అడ్డంకులను తొలగించి శ్రేయస్సు అందించే దేవుడిగా గణపతిని పూజిస్తారు. ప్రతి సంవత్సరం వినాయక చవితి పండుగను దేశ ప్రజలు ఎంతో వైభవంగా, ఉత్సాహంతో, భక్తితో జరుపుకుంటారు. కుల మతం భేదం లేకుండా హిందూవులతో పాటు ముస్లింలు కూడా కలిసిఉండి ఈ పండుగను జరుపుకుంటారు. వినాయక చవితి రోజున దేశంలోని ప్రముఖ గణేష్ ఆలయాలు అంగరంగ వైభవంగా అలంకరించబడతాయి. ఉదాహరణకి ముంబయిలోని సిద్ధివినాయక దేవాలయం, మహారాష్ట్రలోని అష్టవినాయక దేవాలయం, కేరళలోని మయూర్ మహాగణపతి దేవాలయం, గణేష్ టోక్ టెంపుల్ గంగ్‌టక్, తమిళనాడులోని పిళ్లయార్ టెంపుల్, ఆంధ్రప్రదేశ్‌లోని కాణిపాకం గణపయ్య, త్రినేత్ర గణేష్ రణతంబోర్ వంటి ఆలయాలు ప్రసిద్ధి పొందాయి. మన దేశంలోనే కాకుండా ప్రపంచంలో కూడా వినాయకుడిని దేవుడిగా పూజిస్తారు.







**పిళ్లయార్ టెంపుల్, శ్రీలంక**

తమిళంలో వినాయకుడిని పిళ్లయార్ అంటారు. శ్రీలంకలో అరియాలై సిద్ధివినాయకర్ దేవాలయం, కటరగామ దేవాలయం ముఖ్యమైనవి. శ్రీలంక భక్తులతో పాటు భారతదేశం నుంచి కూడా భక్తులు ఇక్కడికి వస్తారు.

**సూర్యవినాయక దేవాలయం, నేపాల్**

నేపాల్, భారతదేశానికి పక్కనే ఉన్న దేశం. అత్యధిక హిందువులు నివసించే దేశంలో భక్తపూర్ జిల్లా, ఖాట్మండు సరిహద్దులో సూర్యవినాయక దేవాలయం ఉంది. ఇది ఖాట్మండులోయిలోని నాలుగు ప్రసిద్ధ గణేశ దేవాలయాలలో ఒకటి. జలవినాయక గణేష దేవాలయం కూడా ఇక్కడ ప్రాచుర్యం పొందింది.

**సితి వినాయగర్ టెంపుల్, మలేషియా**

మలేషియాలోని సెలంగోర్‌లోని పెటాలింగ్ సమీపంలో ఈ ఆలయం ఉంది. పీజే పిళ్లైయార్ దేవాలయం అని కూడా పిలుస్తారు. ముఖ్యంగా తమిళ ప్రజలు ఎక్కువగా పూజలకు వస్తారు.

**గణేశ దేవాలయం, థాయిలాండ్**

ఇక్కడ గణేశుడి విగ్రహాలు చాలానే ఉన్నాయి. హువాయ్ క్వాంగ్ స్క్వేర్‌లోని గణేశ దేవాలయం ప్రముఖమైంది.. ప్రపంచంలోనే అత్యంత ఎత్తైన గణేశ విగ్రహం కూడా ఇక్కడ ఉంది. ప్రతి సంవత్సరం లక్షలాది భక్తులు ఈ విగ్రహాన్ని దర్శించేందుకు వస్తారు.

**సెల్వవినాయకర్, నెదర్లాండ్స్**

డెన్ హెల్డర్‌లో ఉన్న శ్రీ వరతరాజ సెల్వవినాయకర్ ఆలయం యూరోప్‌లో ప్రసిద్ధి చెందింది. 1991లో శ్రీలంక నుంచి వచ్చిన తమిళులు దీన్ని నిర్మించారు. హిందూయిజం ప్రపంచవ్యాప్తంగా వ్యాప్తి చెందేందుకు ఈ ఆలయం సేవలందిస్తోంది.

**బ్రహ్మ వినాయకుడు, మయన్మార్**

హిందూ విశ్వాసం ప్రకారం వినాయకుడు మొదటి పూజలందుకునే దేవుడు. కానీ, మయన్మార్‌లో గణేషుడిని బ్రహ్మదేవుడిగా భావిస్తారు. ఈ దేశంలో గణేష్ చతుర్థి వేడుకలు ఘనంగా నిర్వహిస్తారు.

**ఇండోనేషియాలో ఆలయాలు..**

ఇండోనేషియా ముస్లిం దేశం. ముస్లిం దేశమైనప్పటికీ గణపతిని ఇక్కడ గౌరవిస్తారు. బాలి దీవిలో అనేక గణపతి ఆలయాలు ఉన్నాయి. ప్రతి విద్యాసంస్థ, నిర్మాణ సంస్థల్లో వినాయక విగ్రహాలు ఉంటాయి. ఇండోనేషియా కరెన్సీ నోటుపై కూడా గణపతి బొమ్మ ఉంది. ఇక్కడ గణేష్ ఉత్సవాలు ఘనంగా జరుపుతారు.

**మహావల్లభ వినాయక దేవాలయం, అమెరికా**

అమెరికా దేశం న్యూయార్క్ నగరంలో వినాయక ఆలయం ఉంది. మహావల్లభ వినాయక దేవాలయాన్ని నిర్మించారు. ఈ ఆలయాన్ని ఫ్లషింగ్ టెంపుల్‌గా పిలుస్తుంటారు. ఈ దేశంలోనూ అనేక ప్రదేశాల్లో దేవాలయాలు సైతం ఉన్నాయి.

## పోగొట్టుకున్న సెల్ఫోన్లని విజయవంతంగా పట్టుకొని వాటిని యజమానులకు అప్పజెప్పిన కేపిహెచ్బి పోలీసులు





**హంస కలం వార్త, తెలుగు దినపత్రిక .. 24 – ఫిబ్రవరి –26:** కె.పి.హెచ్.బి పోలీస్ స్టేషన్ పరిధిలో క్రైమ్ టీం, తప్పిపోయిన 23 మొబైల్ ఫోన్‌లను వస్తాదినం చేసుకున్నారు గుర్తించి, వాటి విలువ ?4,50,000, మరియు వాటిని వాటి యజమానులకు తిరిగి ఇవ్వడం ద్వారా కోల్పోయిన ఆస్తిని తిరిగి పొందడంలో గణనీయమైన సామర్థ్యాన్ని ప్రదర్శించింది. ముఖ్య అధికారులు: ఈ ఆపరేషన్ కెపిహెచ్‌బి ఎసిపి ఇ. రవి కిరణ్ రెడ్డి పర్యవేక్షణలో జరిగింది మరియు కెపిహెచ్‌బి ఎస్‌హెచ్‌ఓ ఎస్. రాజశేఖర్ రెడ్డి అప్పగించారు. ఉపయోగించిన సాంకేతికత:పోగొట్టుకున్న లేదా దొంగిలించబడిన మొబైల్ ఫోన్‌లను గుర్తించి నిరోధించడానికి ప్రభుత్వ చొరవ అయినసెంట్రల్ ఎక్విప్‌మెంట్ ఐడెంటిటీ రిజిస్టర్ (జజు×=) పోర్టల్ ఉపయోగించి రికవరీ సాధ్యమైంది . కొనసాగుతున్న ప్రయత్నాలు: దొంగతనాలను ఎదుర్కోవడానికి మరియు పౌరులకు సహాయం చేయడానికి ఇటీవలి నెలల్లో వేలాది పరికరాలను స్వాధీనం చేసుకున్న సైబరాబాద్ పోలీసుల విస్తృత, నిరంతర ప్రయత్నాలలో ఈ చర్య భాగం. త్వరగా కోలుకోవడానికి వీలుగా, పోగొట్టుకున్న ఫోన్‌లను జజు×= పోర్టల్ ద్వారా లేదా సమీపంలోని పోలీస్ స్టేషన్‌లో వెంటనే నివేదించాలని కె.పి.హెచ్.బి, పోలీసులు పౌరులను ప్రోత్సహిస్తున్నారు.

## యువత భవిష్యత్తు కోసం ప్రధాని మోదీ ఏఐ సమ్మిట్ తో భారత దేశ సత్తా చాటుతుంటే





**హంస కలం వార్త, తెలుగు దినపత్రిక .. 24 – ఫిబ్రవరి –26:** యూత్ కాంగ్రెస్ తో అర్ధనగ్న ప్రదర్శనలు చేయించి దేశ పరువు తీసిన రాహుల్ గాంధీ తీరును ఎండగడుతూ.. బిజెపి రాష్ట్ర మహిళా మోర్చా ఆధ్వర్యంలో రాహుల్ గాంధీ దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ నిరసన కార్యక్రమంలో మహిళా మోర్చా కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

## మాజీ కార్పొరేటర్ మందడి శ్రీనివాసరావు డిప్యూటీ కమిషనర్ గంగాధర్ తో కలిసి




**హంస కలం వార్త, తెలుగు దినపత్రిక .. 24 – ఫిబ్రవరి –26:** మంగళవారం కేపిహెచ్బి డివిజన్ వసంత్ నగర్ లోని పార్క్ మరియు ఇండోర్ స్టేడియం (షటిల్ కోర్ట్) ను పరిశీలించడం జరిగింది. ఈ సందర్భంగా ప్రజలకు ఎటువంటి ఇబ్బంది లేకుండా పార్కులో మౌలిక సదుపాయాలు అలాగే ఇండోర్ స్టేడియంలో ఏమైనా ఇబ్బందులు ఉంటే సరిచేయాలని డిప్యూటీ కమిషనర్ ని కోరడం జరిగింది... ఈ కార్యక్రమంలో ఎర్ర నాగేశ్వరరావు, సుబ్బారావు, దేవి ప్రసాద్, అనిల్ మరియు కాలనీ అసోసియేషన్ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు..

## ఉస్మానియా యూనివర్సిటీ బస్తీల సమస్యలపై సీఎం రేవంత్ రెడ్డికి మాజీ డిప్యూటీ మేయర్ శ్రీమతి మోతే శ్రీలత శోభన్ రెడ్డి వినతి



**హంస కలం వార్త, తెలుగు దినపత్రిక 24 – ఫిబ్రవరి –26:** హైదరాబాద్, ఫిబ్రవరి 24: గ్రేటర్ హైదరాబాద్ నగర మాజీ డిప్యూటీ మేయర్ శ్రీమతి మోతే శ్రీలత శోభన్ రెడ్డి మరియు టిటియూసి రాష్ట్ర అధ్యక్షులు శ్రీ మోతే శోభన్ రెడ్డి మంగళవారం తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి అనుముల రేవంత్ రెడ్డి ని ఆయన అధికారిక నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా తార్నాక డివిజన్‌కు సంబంధించిన పలు ప్రజా సమస్యలను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువచ్చారు. ముఖ్యంగా ఉస్మానియా యూనివర్సిటీ పరిధిలోని పలు బస్తీల విలీన అంశం, అలాగే ఉస్మానియా యూనివర్సిటీ పరిధిలో ఉన్న తొమ్మిది బస్తీలకు సంబంధించి డబుల్ బెడ్‌రూమ్ గృహాల సమస్యలపై సమగ్రంగా చర్చించారు. ఆయా సమస్యలకు శాశ్వత పరిష్కారం అందించేలా తగిన చర్యలు తీసుకోవాలని వారు ముఖ్యమంత్రిని కోరారు. అదేవిధంగా తార్నాక డివిజన్‌లోని విజయ డైరీ క్వార్టర్స్ ప్రాంతంలో ప్రభుత్వ పాఠశాల నిర్మాణానికి ప్రత్యేక స్థలాన్ని కేటాయించి, విద్యా సదుపాయాలను మెరుగుపరచాలని విజ్ఞప్తి చేశారు. ఈ ప్రాంతంలో పాఠశాల లేకపోవడంతో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, అందువల్ల ప్రభుత్వ స్కూల్ ఏర్పాటుతో పేద, మధ్యతరగతి కుటుంబాల పిల్లలకు మెరుగైన విద్యావకాశాలు లభిస్తాయని వారు వివరించారు. దీనికి స్పందించిన ముఖ్యమంత్రి అనుముల రేవంత్ రెడ్డి , డబుల్ బెడ్‌రూమ్ గృహాల సమస్యతో పాటు ప్రభుత్వ పాఠశాల ఏర్పాటుపై తక్షణమే సంబంధిత అధికారులతో సమీక్షించి అవసరమైన చర్యలు చేపడతామని హామీ ఇచ్చారు. ప్రజల సంక్షేమమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని పేర్కొంటూ, తార్నాక డివిజన్ అభివృద్ధికి అన్ని విధాలా సహకరిస్తామని స్పష్టం చేశారు.

# సున్నం చెరువు లో కాంగ్రెస్ పార్టీ నాయకులు కబ్జాలు చేస్తున్నారని ఎమ్మెల్యేకు పిర్యాదు చేసిన కాలని అసోసియేషన్ సభ్యులు





**హంస కలం వార్త, తెలుగు దినపత్రిక .. 24 – ఫిబ్రవరి –26:** .సున్నం చెరువును అభివృధి పనులను పరిశీలించిన కూకట్పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు,మాజీ కార్పొరేటర్ సభిహా గౌసుద్దిన్ . ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.సున్నం చెరువులో ఉన్న భూమిని కబ్జాదారులకు వదిలేసి ఫెన్సింగ్ వేస్తున్న హైడ్రాధికారులు .ప్రభుత్వ భూమిని కాంగ్రెస్ పెద్దలు అప్పగించే ధోరణిలో హైడ్రాధికారుల పని తీరు.అల్లాపూర్ సర్వేనెంబర్ 30లో ఉన్న ప్రభుత్వ భూమిని ఇరిగేషన్, జీహెచ్ఎంసీ ప్రభుత్వ అధికారులే 47 లక్షలతో ఫెన్సింగ్ వేశారు.అదే ప్రభుత్వ అధికారులు వేసిన ఫినిషింగ్ను తీసివేసి,మళ్లీ హైడ్రాధికారులు కాంగ్రెస్ నేతలకు కోట్ల రూపాయల విలువ చేసే భూములను అప్పగించి కొత్త ఫెన్సింగ్ ఏర్పాటు చేయడంలో ఆంతర్యం ఏమిటి?బిఆర్ఎస్ పార్టీకి చెందిన ఎమ్మెల్యేలు నాయకులు సమయం అడిగితే హైడ్రా కమిషనర్ రంగనాథ్ స్పందించడం లేదు.హైదరాబాద్ లోని చెరువులను కుంటలను అభివృద్ధి చేసింది కేసీఆర్ ప్రభుత్వం మునిసిపల్ మంత్రిగా కేటిఆర్ ప్రత్యేక శ్రద్ధ తీసుకొని అభివృద్ధి చేశారు.గత ప్రభుత్వంలో చేసిన అభివృద్ధి ప్రజలకు తెలియనీయకుండా లైట్లను సైతం వెలగకుంట చేస్తున్నారు అధికారులు .ప్రశ్నించిన వారిపై కేసులు పెట్టడం ఇబ్బందులు గురి చేయడమేనా రేవంత్ రెడ్డి సర్కార్ పనితనం.2017లో ప్రభుత్వ భూమిని రక్షించాలని అధికారులు పెన్సింగ్ వేశారు.కాంగ్రెస్ పార్టీ నేతలు కన్నేసి అధికారులను అడ్డంపెట్టుకొని కబ్జాలు దర్జాగా చేస్తున్నారు.పేదల ఇండ్లను కూల్చివేయడం పెద్దలకు ఆస్తులు కూడబెట్టడమేనా హైడ్రా అధికారుల పని.మూసీ నదిపై గాంధీ విగ్రహాన్ని కట్టడం కోసం 498 ఇండ్లను కూల్చేస్తారా?ప్రభుత్వ భూములు ఉన్న చోట గాంధీ విగ్రహాన్ని నిర్మిస్తే ఏమవుతుంది.సున్నం చెరువులో కాంగ్రెస్ పార్టీ నేతలు కబ్జాలు చేస్తే చూస్తూ ఊరుకోం హైడ్రా కమిషనర్ రంగనాథ్ ఏకపక్ష నిర్ణయాలు తీసుకొని పేదలను రోడ్డుపాలు చేయకండి.ప్రభుత్వ భూములను మూడు లక్షల కోట్ల రూపాయలు కాపాడమని చెప్పుకునే హైడ్రా కమిషనర్ రంగనాథ్ సున్నం చెరువులో ఉన్నటువంటి ప్రభుత్వ భూమిని కూడా చెరువులో కలిపి ఫెన్సింగ్ వేయాలి కాంగ్రెస్ నేతలు కబ్జాలు చేస్తే దానికి హైడ్రా కమిషనర్ రంగనాథ్ మద్దతు పలికితే బిఆర్ఎస్ పార్టీ సహించదు.హైడ్రా కమిషనర్ స్పందించకపోతే హైకోర్టుకైనా సుప్రీంకోర్టుకైనా వెళ్లి ప్రభుత్వ భూములను కాపాడుతాం ప్రజలకు అంకితం చేస్తాం

# సమిష్టి కృషితోనే స్పోర్ట్స్ మీట్ విజయవంతం: సైబరాబాద్ సీపీ డా.ఎం. రమేష్

### "–క్రీడల్లో రాణించాలి.. ఆర్థిక క్రమశిక్షణ పాటించాలి."




**హంస కలం వార్త, తెలుగు దినపత్రిక .. 24 – ఫిబ్రవరి –26:** పోలీసు సిబ్బంది విధి నిర్వహణతో పాటు క్రీడల్లోనూ రాణించాలని, అదే సమయంలో వ్యక్తిగత జీవితంలో ఆర్థిక క్రమశిక్షణతో మెలగాలని సైబరాబాద్ పోలీస్ కమిషనర్ డాక్టర్ ఎం. రమేష్ సూచించారు. ఈ నెల 18వ తేదీ నుంచి 21 వరకు సైబరాబాద్ పోలీస్ కమిషనరేట్ ఆధ్వర్యంలో అత్యంత ప్రతిష్ఠాత్మకంగా నిర్వహించిన '4వ తెలంగాణ రాష్ట్ర పోలీస్ స్పోర్ట్స్ అండ్ గేమ్స్ మీట్--2026' విజయవంతం కావడానికి కృషి చేసిన సిబ్బందిని ఆయన అభినందించారు. గచ్చిబౌలిలోని సైబరాబాద్ పోలీస్ కమిషనరేట్ ఆడిటోరియంలో జరిగిన కార్యక్రమంలో, పోటీల్లో పతకాలు సాధించిన క్రీడాకారులను సీపీ ప్రత్యేకంగా ప్రశంసించారు. ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ.. స్పోర్ట్స్ మీట్ విజయవంతం కావడంలో అన్ని విభాగాల సిబ్బంది శక్తి వంచన లేకుండా సమిష్టిగా కష్టపడ్డారని గుర్తు చేశారు. క్రీడల్లో పాల్గొన్న సిబ్బంది ఎటువంటి గాయాలు లేకుండా క్షేమంగా వారివారి యూనిట్లకు తిరిగి వెళ్లడం సంతోషకరమన్నారు. భవిష్యత్తులో జరగబోయే అన్ని క్రీడల్లోనూ సైబరాబాద్ పోలీసులు ఇదే ఉత్సాహంతో రాణించాలని ఆకాంక్షించారు. క్రీడల్లో ప్రతిభ ఉన్న సిబ్బందిని గుర్తించి, వారికి తగిన శిక్షణ అందిస్తామని, తద్వారా జాతీయ స్థాయి పోటీల్లోనూ పతకాలు సాధించేలా ప్రోత్సహిస్తామని తెలిపారు.

**వృత్తి నైపుణ్యం – కుటుంబ బాధ్యత:** సిబ్బంది తమ విధుల్లో ఉత్పాదకతను పెంచుకోవాలని, తద్వారా వారి కుటుంబ సభ్యులకు నాణ్యమైన సమయాన్ని కేటాయించే అవకాశం ఉంటుందని సీపీ పేర్కొన్నారు. నూతన సాంకేతిక నైపుణ్యాలు నేర్చుకోవాలనుకునే వారికి పోలీస్ శాఖ నుంచి పూర్తి సహకారం ఉంటుందన్నారు. తెలంగాణ పోలీస్ వ్యవస్థను మెరుగుపరిచేందుకు ఎవరి దగ్గరైనా వినూత్న ఆలోచనలు ఉంటే నేరుగా తనను కలిసి నిస్సంకోచంగా చెప్పవచ్చన్నారు.

**ఆర్థిక మోసాల పట్ల అప్రమత్తం:** పోలీసు సిబ్బంది ఆర్థిక వ్యవహారాల్లో అత్యంత జాగ్రత్తగా ఉండాలని సీపీ సూచించారు. అధిక లాభాల ఆశతో ఎక్కువ వడ్డీకి డబ్బులు పెట్టి మోసపోవద్దని, బ్యాంక్ వడ్డీ కంటే ఎక్కువ ఇస్తామనే వారి పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఆన్‌లైన్ బెట్టింగ్‌లు, ఇతర వ్యసనాలకు దూరంగా ఉండాలని స్పష్టం చేశారు. ఎవరైనా సహచర సిబ్బంది అధికంగా అప్పులు చేస్తున్నట్లు గమనిస్తే, తోటివారు వారికి సరైన మార్గనిర్దేశం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీఏఆర్ హెడ్‌క్వార్టర్స్ డీసీపీ సంజీవ్, సీఏఆర్ హెడ్‌క్వార్టర్స్ ఏడీసీపీ షమీర్, సీఎస్‌డబ్ల్యూ ఏడీసీపీ హనుమంత రావు, ఇతర పోలీస్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# నిందితులను అరెస్టు చేయకుంటే ఆందోళన ఉధృతం

### అంబేద్కర్ విగ్రహం ధ్వంసం పై రోడ్డెక్కిన ప్రజా సంఘాలు

### మోమిన్ పేట్ లో భారీ ర్యాలీ, మానవహారం




**హంస కలం వార్త, తెలుగు దినపత్రిక .. 24 – ఫిబ్రవరి –26:** అంబేద్కర్ విగ్రహం ధ్వంసం చేసిన నిందితులను వెంటనే అరెస్టు చేయాలని, లేనిపక్షంలో ఆందోళన ఉధృతం చేస్తామని ప్రజాసంఘాల నాయకులు హెచ్చరించారు. మోమిన్ పేట్ మండలం, అమ్రాది కలాన్ గ్రామంలో గత శనివారం అర్ధరాత్రి అంబేద్కర్ విగ్రహంపై కొందరు దుండగులు దాడి చేసి ధ్వంసం చేసిన ఘటన విధితమే. మూడు రోజులు గడుస్తున్నా ఇంకా నిందితులను గుర్తించడంలో పోలీసులు వహిస్తున్న నిర్లక్ష్యంపై నిరసన వ్యక్తం చేస్తూ మంగళవారం మోమిన్ పేట్ మండల కేంద్రంలో భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం అంబేద్కర్ చౌరస్తాలో మానవహారం చేపట్టారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న అంబేద్కర్ ప్రజా సంఘం రాష్ట్ర అధ్యక్షులు కట్టెల మల్లేశం, జై భీమ్ యూత్ ఇండియా రాష్ట్ర నాయకులు నడిమిదొడ్డి శ్రీనివాస్, బుద్ధ విజ్ఞాన కేంద్రం వ్యవస్థాపక అధ్యక్షులు బేగరి నర్సింలు మాట్లాడుతూ అంబేద్కర్ విగ్రహంపై దాడి చేయడం అంటే రాజ్యాంగం పైన దాడి చేయడమే అవుతుందన్నారు. ప్రజాస్వామ్యం, రాజ్యాంగాలపై గౌరవం లేని వ్యక్తులే ఇలాంటి దుశ్చర్యలకు పాల్పడతారని తెలిపారు. ప్రపంచవ్యాప్తమైన అంబేద్కర్ భావజాలాన్ని ఇలాంటి చిల్లర చేష్టల ద్వారా నిలువరించలేరని స్పష్టం చేశారు. ఈ దేశంలో నూటికి 85 శాతంగా ఉన్న ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీ, అగ్రకుల మహిళలకు అంబేద్కర్ నిలువెత్తు జీవితం అన్నారు. ఈ వర్గాల సమగ్ర అభివృద్ధికి బాటలు వేసిన అంబేద్కర్ విగ్రహాన్ని చూసి మనువాదులు భయాందోళనకు గురవుతున్నారని అన్నారు. ఎన్ని కుట్రలు చేసినా అంబేద్కర్ ఆలోచనను ఆపడం సాధ్యం కాదని స్పష్టం చేశారు. రానున్న కాలంలో ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీలు ఏకమై వారి జీవితాలను నిలబెడుతున్న రాజ్యాంగాన్ని కాపాడుకోవడం కోసం సమిష్టి ఉద్యమాలు చేస్తారని తెలిపారు. సమ సమాజం వల్లనే దేశం అన్ని రంగాలలో అభివృద్ధి చెందుతుందన్న అంబేద్కర్ భావజాలాన్ని సహించలేని ఉన్మాద శక్తులు ఈ సమాజాన్ని విచ్ఛిన్నం చేయడం కోసం కుట్ర చేస్తున్నాయని విమర్శించారు. కానీ భారతదేశ బహుజనుల ముందు ఇవి ఏమాత్రం సాగవని హెచ్చరించారు. దేశానికి దిశా నిర్దేశం చేసిన బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహంపై దాడి చేసిన వారు ఎంతటి వారైనా సరే కఠినంగా శిక్షించాల్సిందేనని డిమాండ్ చేశారు. మూడు రోజులు గడుస్తున్నప్పటికీ ఈ విషయంలో నిందితులను గుర్తించకపోవడం పోలీసుల నిర్లక్ష్యమేనని అన్నారు. ఇప్పటికైనా నిందితులను గుర్తించి 24 గంటలలో అరెస్ట్ చేయాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో దీనిని ప్రజా ఉద్యమంగా ముందుకు తీసుకెళ్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో అమ్రాది కలాన్ గ్రామ అంబేద్కర్ యువజన సంఘం నాయకులు ఎవాన్, ఆనందం, అమోస్, మండలంలోని వివిధ గ్రామాల అంబేద్కర్ యువజన, బహుజన సంఘాల నాయకులు పాల్గొన్నారు.

# ఆర్టీసీ డ్రైవర్ రామారావు ని భేషరతుగా డ్యూటీలోకి తీసుకోవాలి

### AITUC జిల్లా ప్రధాన కార్యదర్శి బోగే ఉపేందర్ డిమాండ్

### AITUC ఆధ్వర్యంలో ఆసిఫాబాద్ బస్ డిపో ముందు ధర్నా




**హంస కలం వార్త, తెలుగు దినపత్రిక .. 24 – ఫిబ్రవరి –26:** ఆసిఫాబాద్ డిపో పనిచేస్తున్న ఆర్టీసీ డ్రైవరు శ్రీ.రామారావు ని భేషరతుగా ఎలాంటి షరతులు లేకుండా విధుల్లోకి తీసుకోవాలని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి బోగే ఉపేందర్ డిమాండ్ చేశారు.మంగళవారం రోజున ఏఐటియుసి ఆధ్వర్యంలో ఆర్టీసీ డిపోలో ధర్నా నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డిసెంబర్ 23వ తేదీన జరిగిన ఫ్యాటల్ ఆక్సిడెంట్ లో రామారావు ది ఎలాంటిది తప్పులేదని,అయినప్పటికి ఆర్టీసీ అధికారుల నిర్లక్ష్యం కారణంగానే సస్పెన్షన్ చేశారని అన్నారు.ఆగి ఉన్న బస్ ను బొలెరో ఢీకొని యాక్సిడెంట్ జరిగిందని,ఇందులో రామారావు ది ఎలాంటి తప్పు లేదని జనవరి 24న లిఫ్ట్ ఆర్డర్ ఇచ్చారని మళ్లీ రీ ఎంక్వయిరీ పేరుతో రామారావు ని సస్పెన్షన్ చేయడం సిగ్గుచేటు అన్నారు, అధికారులు పూటకో మాట మాట్లాడుతూ రామారావు ని ఇబ్బందులకు గురి చేస్తున్నారని అన్నారు, బస్సు ప్రమాదంలో డ్రైవర్ రామారావు కి ఎలాంటి తప్పు లేదని అధికారులే లిఫ్ట్ ఇచ్చి మళ్ళీ రద్దు చేయడం ఆర్టీసీ చరిత్రలో ఎక్కడ లేదని అన్నారు.కొంతమంది అధికారులు తమ స్వలాభం కోసం డ్రైవర్లను,కార్మికులను,భయభ్రాంతులకు గురి చేస్తూ అనేక ఇబ్బందులకు గురి చేస్తున్నారని అన్నారు ఇప్పటికైనా ఆర్టీసీ అధికారులు వెంటనే స్పందించి రామారావు ని తిరిగి ఎలాంటి షరతులు లేకుండా డ్యూటీలోకి తీసుకోవాలని లేని పక్షంలో ఏఐటీయూసీ ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాల్లో ఉధృతం చేస్తామని అన్నారు.ఈ కార్యక్రమంలో ఆర్టీసీ డిపో ఎంప్లాయిస్ యూనియన్(రూ×ుఖజ) కార్యదర్శి టి. దివాకర్,రూ×ుఖజ జిల్లా ఉపాధ్యక్షుడు చిరంజీవి, పిడుగు శంకర్ తోపాటు తదితరులు పాల్గొన్నారు

# వైరస్‌ను మించిన వైరల్

విశ్వ మహమ్మారిగా మారిన కరోనా సృష్టించిన బీభత్సం ఇంతా అంతా కాదు. 70 కోట్ల పైచిలుకు మంది వైరస్ బారిన పడితే అందులో ఏడు లక్షల మంది కన్నా ఎక్కువే ప్రాణాలు విడిచారు. సకల వ్యవస్థలు స్తంభించిపోయాయి. అంతటి ఘోరకలి చూసి ఉండటం వల్ల ఇప్పుడు ఏ చిన్న వైరస్ చిటుక్కుమన్నా ప్రపంచం ఉలిక్కి పడుతున్నది. తాజాగా చైనాలో బయటపడిన హెచ్‌ఎంపీవీ (హ్యూమన్ మెటాన్యూమో వైరస్) కలకలం సృష్టిస్తున్నది. కరోనా భయావహ జ్ఞాపకాల నీడలో ఈ సరికొత్త వైరస్ కొంత బెదురు కలిగించడంలో ఆశ్చర్యం లేదు. కరోనా లాగే ఇదీ చైనాలో పుట్టడం, సోషల్ మీడియా ఊదరగొట్టడం ప్రస్తుత కలకలానికి కొంత కారణమని చెప్పక తప్పదు. గతవారం రోజులుగా మీడియాలో హెచ్‌ఎంపీవీ గురించిన కథనాలు చక్కర్లు కొడుతున్నాయి. వైరస్ కన్నా వైరల్ అవుతున్న ప్రచారం ప్రమాదకరం. కరోనా పిల్లలకు ఎక్కువగా సోకకపోవడం, ప్రస్తుత వైరస్ పిల్లల్లోనే ముఖ్యంగా కనిపిస్తుండటం వంటి కారణాలు భయాలకు దారితీస్తున్నాయి. ఇప్పటివరకు పది లోపు కేసులు, అదీ గుజరాత్, కర్ణాటక, తమిళనాడు రాష్ట్రాల్లోనే నమోదయ్యాయి. చైనాలో వ్యాపించింది నిగూఢమైన, లేదా సరికొత్త వైరస్ అనే కథనాలు విరివిగా వచ్చాయి. కానీ, ఇవేవీ నిజాలు కావని వెల్లడైంది. ఏటా శీతాకాలంలో శ్వాసకోశ వైరస్‌లు కొత్త రూపంలో బయటపడటం జరుగుతూనే ఉంటుంది. హెచ్‌ఎంపీవీ కూడా అంతేనని తెలియవస్తున్నది. ఎలక్ట్రానిక్ మీడియాలో ఈ వైరస్‌ను కొవిడ్‌తో పోల్చి చూపడం జరుగుతున్నది. ఒక చానెల్ అయితే ఏకంగా మరో మహమ్మారి అంటూ చాటింపు వేస్తున్నది. ఇదంతా సామాజిక మాధ్యమాల ద్వారా ప్రజలకు చేరుతుండటం వల్ల అనవసరమైన ఆందోళనకు దారితీస్తున్నది. కొవిడ్‌కు, ప్రస్తుత వైరస్‌కు మధ్య మౌలిక తేడా ఏమిటో ప్రజలు తెలుసుకుంటే ఈ పరిస్థితి ఉండనే ఉండదు. కొవిడ్ మూలాలు ఇప్పటికీ తెలియవు. అది నిజంగా కొత్త వైరస్. కాగా హెచ్‌ఎంపీవీ తెలిసిన మూలాల నుంచి వచ్చిందే. పైగా అది ఆర్ఎన్‌ఏతో తయారైనది కాగా ప్రస్తుత వైరస్ డీఎన్‌ఏతో తయారైంది. అంతేకాదు, 2001 నుంచి ఈ వైరస్ వైద్య ప్రపంచానికి తెలిసిందేనని గూగుల్ సెర్చ్ చేసినా తెలిసిపోతుంది. కొత్త వైరస్ పూర్తిగా ఒకటి కంటే ఎక్కువ దేశాల్లో వ్యాపిస్తేనే దాన్ని పాండెమిక్ లేదా మహమ్మారి అంటారు. చైనాలో పెద్ద ఎత్తున శ్వాసకోశ వ్యాధులు పెరిగినట్టు తనకు ఎలాంటి సమాచారం అందలేదని ప్రపంచ ఆరోగ్య సంస్థ వెల్లడించడం గమనార్హం. గత ఏడాది కన్నా ఈ ఏడాది కేసులు తక్కువగా ఉన్నట్టు చైనా వ్యాధుల నియంత్రణ, నివారణ విభాగం పేర్కొనడం ఆలోచించాల్సిన విషయం. మరోవైపు సరికొత్తదీ అని ప్రచారం చేస్తున్న వైరస్ గురించి అంతర్జాతీయ మీడియా పెద్దగా పట్టించుకోవడం లేదనేది గుర్తించాలి. హెచ్‌ఎంపీవీ గురించి భయపడిపోయి బెంగటిల్లడం కన్నా తగిన జాగ్రత్తలు తీసుకోవడం తప్పనిసరని వైద్య ప్రపంచం అంటున్నది. చికిత్స కంటే నివారణే ప్రధానమనేది తెలిసిందే. ఏ వైరస్ అయినా వ్యాపించే మార్గం ఒకటే. కరోనా పుణ్యమా అని జాగ్రత్తలూ తెలిసినవే. అవి సామాన్యమాన రీతిలో పాటించినా హెచ్‌ఎంపీవీ కాదు కదా, ఆ మాటకు వస్తే ఏ వైరస్ కూడా దరిచేరదు. ఈ లోగా సోషల్ మీడియా బెదరగొట్టకుండా ఉంటే చాలు.

# కొత్త నిర్ణయాలు .. కొనసాగిద్దాం ఇలా



నూతన సంవత్సరంలో అడుగు పెట్టేశారు.. హ్యాపీ హ్యాపీ న్యూ ఇయర్ అంటూ సందడి చేసే ఉంటారు.. బంధువులకు, స్నేహితులకు అందరికీ న్యూ ఇయర్ విషెస్ చెప్పే ఉంటారు..పనిలో పనిగా అది చేద్దాం, ఇది చేద్దాంఅని బోలెడు నిర్ణయాలు తీసుకొనే ఉంటారు. ఎప్పుడైనా ఆలోచించారా?..ఏటా జనవరిలో తీసుకునే నిర్ణయాలు ఎంతవరకు కొనసాగిస్తున్నామో అని. పోయిన ఏడాది తీసుకున్న నిర్ణయాలు ఎంతవరకు అమలు చేశారో.. ఓసారి గుర్తుతెచ్చుకోండి. చాలావరకు మధ్యలోనే వదిలేసి ఉంటారు కదా. మీరే కాదు.. ప్రపంచంలో 92 శాతం మంది ఇదే బాపతు. 2024 జనవరిలో 18 నుంచి 29 ఏళ్ల మధ్య వారు 49 శాతం, 30 నుంచి 49 ఏళ్ల మధ్య వారు 31 శాతం, 50 ఏళ్లు పైబడిన వారు 21 శాతం కొత్త నిర్ణయాలు తీసుకున్నారట. అందులో 43 శాతం మంది ఫిబ్రవరి నెలలో, 46 శాతం మంది ఆరు నెలల్లో తీసుకున్న నిర్ణయాలను గాలికి వదిలేశారట. కేవలం 8 శాతం మంది మాత్రమే ఏడాది చివరి వరకు వారు తీసుకున్న నిర్ణయాలను కొనసాగించారట. సో.. న్యూ ఇయర్‌లోకి అడుగు పెట్టగానే నిర్ణయాలు తీసుకోవడం, వాటిని మధ్యలోనే వదిలేయటం ఓ రివాజు అన్నమాట.

### ఎందుకు అలా?

నూతన సంవత్సరం మొదట్లో ఎంతో ఉత్సాహంతో, నిబద్ధతతో తీసుకున్న నిర్ణయాలను మధ్యలోనే ఎందుకు వదిలేస్తున్నామని ఎప్పుడైనా ఆలోచించారా?.. సైకాలజిస్టులు జానెట్ పాలవి, పీటర్ హెరమన్‌లు ఈ విషయంపై ఆలోచించారు. నిర్ణయాలను ఇలా మధ్యలోనే వదిలేయడానికి నాలుగు కారణాలు ఉన్నాయని వారి అధ్యయనంలో తెలిసింది.

ఎవరైనా సరే తమ అలవాట్లు వ్యవస్థలో పెనుమార్పులు తీసుకురాగలవని నమ్ముతారు, ఆ మార్పులు కంటికి కనిపించక వాటిని వదిలేస్తారు.

వారు కోరుకున్న మార్పు రావడానికి ఎంతో సమయం పట్టదు అని, చాలా కొద్ది రోజుల్లోనే తాము అనుకున్న సాధిస్తామని భ్రమ పడతారు.

తమ అలవాట్లు, ప్రవర్తనను మార్చుకోవడానికి కావలసిన శక్తి వారికి లేకపోయినా, ఆ విల్‌పవర్ తమకు ఉందని అపోహ పడతారు.

కొత్త అలవాట్లతో, ప్రవర్తనలో మార్పులతో జీవితంలో అద్భుతాలు జరుగుతాయని ఆశ పడతారు. అలా జరగకపోవడంతో నిరాశ పడతారు.

ఈ నాలుగు రకాల అవాస్తవ ఆలోచనలు, అంచనాల కారణంగానే కొత్త ఏడాది సందర్భంగా తీసుకునే నిర్ణయాలను మధ్యలోనే వదిలేస్తారు.

### కొనసాగించడం ఎలా?

ఇదంతా తెలుసుకొని అసలు అమలు చేయలేనప్పుడు నిర్ణయాలు తీసుకోవడం ఎందుకు అని వెనకడుగు వేయాల్సిన అవసరం లేదు. కొద్దిపాటి జాగ్రత్తలు, చిన్నచిన్న మార్పులతో నూతన సంవత్సర నిర్ణయాలను కొనసాగించవచ్చని మానసిక నిపుణులు చెప్తున్నారు.

### ఓ మంత్రం అనుకోండి..

నూతన సంవత్సరంలో అది చేద్దాం.. ఇది చేద్దాం, ఇది మార్చేద్దాం.. అది మార్చేద్దాం అనుకోకుండా మీరు ఆచరించాల్సిన ఒక పదాన్ని తీసుకోండి, దాన్నే మంత్రంగా భావించండి. ఈ ఏడాదిలో కోపాన్ని తగ్గించుకుందాం.. రోజు వ్యాయామం చేద్దాం.. అందరితో స్నేహంగా ఉందాం.. ఇలా అన్నమాట. వందలు వద్దు.. ఒక్కటి మాత్రమే తీసుకోండి. దానికి ఎటువంటి టార్గెట్స్ పెట్టుకోవద్దు. ఏదైతే మంత్రంగా భావించారో దాన్ని ఏడాదంతా కొనసాగించడానికి ప్రయత్నించండి. మంత్రాలకు చింతకాయలు రాలుతాయా.. అనుకోవాల్సిన అవసరం లేదు, సత్ఫలితాలను మీరే చూస్తారు.

### ఏం వద్దనుకుంటున్నారో లిస్ట్ రాయండి..

సాధారణంగా కొత్త సంవత్సరంలో అడుగు పెట్టగానే అందరూ చేసే పని ఏంటంటే.. అది చేసేద్దాం ఇది చేసేద్దాం అని అనుకోవడం. అలా కాకుండా ఏం చేయకూడదని భావిస్తున్నారో నిర్ణయించుకోండి. డబ్బులు దుబారా చేయకూడదు.. ఆఫీస్‌కి లేటుగా వెళ్లకూడదు.. స్నేహితులు, బంధువులతో గొడవలు పెట్టుకోకూడదు.. ఇలా అన్నమాట. ఏం చేద్దాం అనే దానికంటే ఏం చేయకూడదు అనేది బాగా పనిచేస్తుందని నిపుణుల మాట.

### నెలకో లక్ష్యం రాసుకోండి..

ఇలా చేయాలి.. అలా చేయాలి అనుకోవడం కంటే ఏ నెలలో ఏం చేయాలో రాసి పెట్టుకుంటే అనుకున్నది సాధించవచ్చు. జనవరి నెల అంతా తక్కువగా మాట్లాడాలి.. ఫిబ్రవరి అంతా ధ్యానం చేయాలి.. మార్చి నెల అంతా ఎమోషన్స్ కంట్రోల్లో ఉంచుకోవాలి.. ఇలా 12 నెలలకు 12 లక్ష్యాలు నిర్దేశించుకోండి. నెలలో 30 రోజులు దాన్ని పాటించడానికి ప్రయత్నించండి.

### చిన్ని చిన్ని ఆశ..

చాలాసార్లు చేసే పొరపాటు ఏంటంటే పెద్ద పెద్ద లక్ష్యాలను పెట్టుకోవడం, వాటిని సాధించలేక చతికిలబడటం. అందుకే మీరు సాధించాలనుకున్న లక్ష్యానికి చేరుకోవడానికి దోహదపడే చిన్న చిన్న లక్ష్యాలను ఎంచుకోండి. ఒక్కో చిన్న లక్ష్యాన్ని సాధించడానికి ప్రణాళిక రూపొందించండి. చిన్న లక్ష్యాలను సాధించినప్పుడు మీలో డోపమైన్ రిలీజ్ అయి ముందున్న లక్ష్యాలను సాధించడానికి మిమ్మల్ని ప్రోత్సహిస్తుంది. ఇదండీ కొత్త సంవత్సరం నిర్ణయాలను కొనసాగించే విధానం. ఇవన్నీ ఏదో గాలి మాటలు కాదు, పరిశోధనలను ఆధారంగా చేసుకొని రూపొందించిన పద్ధతులు. వీటిని అవగాహన చేసుకోండి.. నూతన సంవత్సరంలో మీ లక్ష్యాలను సాధించండి.. విష్ యు ఆల్ ద బెస్ట్.

### 21-90 రూల్

ఏదైనా కొత్తగా అలవాటు కావాలంటే కనీసం 21 రోజులు పడుతుంది. ఆ అలవాటు జీవనశైలిలో భాగం కావాలంటే 90 రోజులు పడుతుంది. అంతవరకు కొత్త అలవాటును కొనసాగించాలి. అలా కాకుండా రెండో మూడో వారాలు చూసి ఏ మార్పూ లేదని మధ్యలోనే వదిలేయకూడదు. ఇది చాలామంది చేసే పొరపాటు. నూతన సంవత్సర నిర్ణయాలను ఫిబ్రవరి నాటికి వదిలేయడానికి కారణం ఇదే.


# ఏటీఎం నగదు దొంగను అరెస్ట్ చేసిన గచ్చిబౌలి పోలీసులు

## రూ.34.90 లక్షలు స్వాధీనం



**హంస కలం వార్త, తెలుగు దినపత్రిక .. 24 - ఫిబ్రవరి -26: గచ్చిబౌలి పోలీస్ స్టేషన్ పరిధిలో ఏటీఎం నగదు రవాణా వాహనం నుండి నగదు అపహరణ చేసిన కేసును పోలీసులు ఛేదించి నిందితుడిని అదుపులోకి తీసుకున్నారు. నార్సింగి ఏసీపీ రమణ గౌడ్ తెలిపిన వివరాల ప్రకారం.. ఈ నెల 12వ తేదీన గోపనపల్లి తండా ప్రాంతంలో ఏటీఎంలకు నగదు సరఫరా చేస్తున్న వాహనం నుండి రూ.56 లక్షల నగదు అపహరించిన ఘటన చోటుచేసుకుందని తెలిపారు. తమకు అందిన ఫిర్యాదు మేరకు అదే రోజు గచ్చిబౌలి పోలీస్ స్టేషన్‌లో క్రైం నం.278/2026గా ఖ/ం 306 దీమీ కింద కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించామని తెలిపారు. కాగా కేసుదర్యాప్తులో భాగంగా సంఘటనా స్థల పరిశీలన, సీసీటీవీ ఫుటేజ్ సేకరణ, సాంకేతిక ఆధారాల విశ్లేషణ, సంబంధిత సిబ్బంది విచారణ చేపట్టారన్నారు. సికింద్రాబాద్ డైమండ్ పాయింట్ నివాసి అయిన నిందితుడు బడిగెరె అజిత్ కుమార్ ఏ శివ (34) సంగెం సెక్యూరిటీ ఏజెన్సీలో డ్రైవర్‌గా విధులు నిర్వర్తిస్తున్నాడని తెలిపారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం అనంతపురం జిల్లా బొమ్మనహాల్ స్వస్థలం. ఏటీఎంలో నగదు ఫిల్ చేస్తున్న సమయంలో సహచరులు వాహనం బయట ఉన్న అవకాశాన్ని ఉపయోగించుకుని అజిత్ కుమార్ వాహనాన్ని నగదుతో సహా తీసుకొని పారిపోయాడన్నారు. కొంతసేపు తోటి సిబ్బందిని మభ్యపెట్టి గద్దర్ చౌరస్తా, నల్లగండ్ల ప్రాంతాలకు వెళ్లి నగదు ఉన్న ట్రంక్ బాక్స్‌ను తీసుకుని వాహనాన్ని అక్కడే వదిలి ఆటోలో పారిపోయాడని తెలిపారు. అదే రోజు రాత్రి ఆర్టీసీ క్రాస్ రోడ్స్ ప్రాంతంలోని ఒక లాడ్జ్‌లో సాధారణ ప్రయాణికుడిలా దిగాడన్నారు. యాక్స్ బ్లేడ్‌తో నగదు పెట్టెను తెరిచి డబ్బును బ్యాగ్‌లో పెట్టుకుని ఈనెల 13వ తేదీన అనంతపూర్‌కు వెళ్లాడు. అనంతరం బళ్లారి, బెంగళూరు, పుణే ప్రాంతాల్లో తిరుగుతూ పోలీసులను తప్పించుకునే ప్రయత్నం చేశాడన్నారు. సాంకేతిక ఆధారాలతో నిందితుడి కదలికలను ట్రాక్ చేసిన పోలీసులు ఈరోజు ఉదయం శంషాబాద్ విమానాశ్రయంలో అతన్ని అదుపులోకి తీసుకున్నామన్నారు. అదే రోజు విచారణలో అతని వద్ద నుంచి ?.34,90,000/- నగదు స్వాధీనం చేసుకుని సీజ్ పంచనామా నిర్వహించామని తెలిపారు. మిగిలిన నగదును జల్సాల కోసం వాడుకున్నట్లు నిందితుడు ఒప్పుకున్నాడన్నారు. నిందితుడిని ఈరోజు రిమాండ్‌కు తరలించామన్నారు. డ్రైవర్ల నియామకంలో నిర్లక్ష్యం వహించిన సంగం సెక్యూరిటీ ఏజెన్సీపై ప్రైవేట్ సెక్యూరిటీ ఏజెన్సీస్ రెగ్యులేషన్ చట్టం--2005 ప్రకారం చర్యలు తీసుకుంటామన్నారు. ఈ సందర్భంగా ఈ కేసు దర్యాప్తులో భాగంగా అప్రమత్తంగా వ్యవహరించి నిందితుడి అనుమానాస్పద కదలికలను గమనించి పోలీసులకు సమాచారం అందించిన ఎస్‌వీఆర్ బస్ ట్రావెల్స్ డ్రైవర్ ఉమాకాంత్‌ను పోలీసులు అభినందించారు. ఈ కేసును డీసీపీ సెరిలింగంపల్లి జోన్ సీ హెచ్ శ్రీనివాస్ పర్యవేక్షణలో, అదనపు డీసీపీ ఉదయ్ కుమార్ రెడ్డి మార్గదర్శకత్వంలో, నార్సింగి సీసీఎస్ మాదాపూర్ సహకారంతో గచ్చిబౌలి పోలీసులు, డిటెక్టివ్ విభాగం, క్రైమ్ బృందం సమన్వయంతో ఛేదించారు.**

# క్రాంతి వర్సెస్ కాంతి



రాత్రి తొమ్మిది కావొస్తున్నది. ఏదో కేసు ఫైల్ చూస్తున్నాడు ఇన్‌స్పెక్టర్ రుద్ర. ఇంతలో మొబైల్ మోగింది. 'సార్.. ఓఆర్‌ఆర్ మీద ఒక వ్యక్తి చనిపోయి ఉన్నాడు. మీరు త్వరగా రండి'.. ఫోన్‌లో అటునుంచి ఎవరో కంగారుపడుతూ చెప్పాడు. వివరాలు తీసుకొన్న రుద్ర సిబ్బందితో ఘటనాస్థలికి చేరుకొన్నాడు. మృతుడి వయసు 20 ఏండ్లకు అటూ ఇటూగా ఉంటుంది. శరీరాన్ని ఏదో జంతువు రక్కిన గుర్తులు కూడా ఉన్నాయి. 'ఫోన్ చేసింది మీరేనా?' ఎదురుగా ఉన్న వ్యక్తిని ప్రశ్నించాడు రుద్ర. 'అవును సార్. నేనే మీకు ఫోన్ చేశా' సమాధానమిచ్చాడు అతను. 'మీ పేరు? ఈ టైమ్‌లో మీరు ఇక్కడేం చేస్తున్నారు? ఓఆర్‌ఆర్‌పై ఎందుకు ఆగినట్టు?' సూటిగా ప్రశ్నించాడు రుద్ర. 'సార్.. నా పేరు క్రాంతి. నేను కొత్తగా కొన్న నా ఎలక్ట్రిక్ కారులో వెళ్తున్నా. బ్యాటరీ డౌన్ కావడంతో కారు ఆగిపోయింది. చార్జింగ్ స్టేషన్లు కూడా దగ్గర్లో ఎక్కడా కనిపించలేదు. ఇంతలో ఎదురుగా రోడ్డు మీద జంతువు దేన్నో రక్కుతున్న శబ్దం వినిపించింది. ఏంటా అని కారు హెడ్‌లైట్లు ఆన్‌చేసి చూశా. ఎదురుగా శవం కనిపించింది. వెంటనే మీకు ఫోన్ చేశా' ఆందోళనతో క్రాంతి చెప్తూ పోయాడు. సరేనన్న రుద్ర.. క్రాంతి ఫోన్ నంబర్, ఇతర వివరాలు తీసుకొన్నాడు. ఇంతలో..'సార్.. ఇదేదో యాక్సిడెంట్ కేసులా కనిపిస్తుంది. పాపం కుర్రాడిది చిన్నవయసే' అంటూ బాధపడ్డాడు హెడ్‌కానిస్టేబుల్ రామస్వామి. 'అవును బాబాయ్. చిన్నవయసే. కానీ, ఇది యాక్సిడెంట్ కేసులా కనిపించట్లేదు. నిజంగా యాక్సిడెంట్ జరిగితే ఓఆర్‌ఆర్ మీద వాహనాలు వచ్చే స్పీడ్‌కు డెడ్‌బాడీ పరిస్థితి ఇంకోలా ఉండేది. అయితే ఈ కుర్రాడి శరీరం మీద ఏ కుక్కనో, నక్కనో రక్కినట్టు కొన్ని గుర్తులు ఉన్నాయి తప్ప మరేం గాయాలు కనిపించట్లేదు. ఏదేమైనా, ఫోరెన్సిక్ రిపోర్ట్ వచ్చాక గానీ మరిన్ని విషయాలు తెలియవు' అన్నాడు రుద్ర. అవునన్నట్టు తలూపాడు రామస్వామి. 'సార్.. నాకు లేట్ అవుతుంది. నేను వెళ్లొచ్చా?' క్రాంతి అడిగాడు. 'బ్యాటరీ డౌన్ అయ్యి కారు చెడిపోయింది అన్నారుగా. ఎలా వెళ్తారు?' ప్రశ్నించాడు రుద్ర. 'ఏదైనా క్యాబ్ బుక్ చేసుకొని వెళ్తా' సమాధానమిచ్చాడు క్రాంతి. 'మరి కారు?' మళ్లీ ప్రశ్నించాడు రుద్ర. 'రేపు వచ్చి కారు తీసుకుపోతాను సార్' మళ్లీ బదులిచ్చాడు క్రాంతి. 'హత్య గురించి ఇంతరాత్రి పూట మాకు విలువైన సమాచారం ఇచ్చారు. మిమ్మల్ని ఒక్కరినే అలా ఎలా పంపిస్తాం? మరేంపర్లేదు. మిమ్మల్ని మా కానిస్టేబుల్స్ ఇంటి దగ్గర విడిచిపెడతార'ని రుద్ర క్రాంతికి చెప్పాడు. ఫోరెన్సిక్ రిపోర్ట్ రాకముందే, ఆ కుర్రాడిది హత్య అని రుద్ర ఎలా కనిపెట్టాడని రామస్వామిసహా మిగతా కానిస్టేబుల్స్ అందరూ ఒక్కసారిగా షాక్ అయ్యారు. ఇంతలో 'నేను ఒంటరిగానే వెళ్తా సార్. పోలీసుల సాయం ఏమీ వద్దు' అంటూ కాస్త భయపడుతూ క్రాంతి అన్నాడు. 'ఎందుకు వద్దు?' గద్దించాడు రుద్ర. 'మాది పద్ధతిగల ఫ్యామిలీ సార్.. ఇంటికి పోలీసులు వస్తే, మా అమ్మానాన్న తట్టుకోలేరు' అన్నాడు క్రాంతి. 'మరి అంత పద్ధతిగల ఫ్యామిలీ నుంచి వచ్చిన నువ్వు.. ఈ కుర్రాడిని ఎందుకు చంపావ్?' బాంబు పేల్చాడు రుద్ర. ఒక్కసారిగా నిశ్శబ్ద వాతావరణం. 'సార్.. ఏం మాట్లాడుతున్నారు? యాక్సిడెంట్‌కు సంబంధించిన ఇన్ఫర్మేషన్ ఇవ్వడం కూడా తప్పేనా? అదే తప్పయితే ఇకపై ఎవరూ ఎవరికీ ఏ సాయం చేయరు. మానవత్వమే మంటగలిసిపోతుంది' అంటూ ఏడ్చినంత పని చేశాడు క్రాంతి. 'డియర్ క్రాంతి. ఈ సెంటిమెంటల్ డైలాగ్స్ ఇక ఆపడం నీకే బెటర్. ఈ హత్య నువ్వే చేశావని ఇప్పటికిప్పుడు నేను రుజువు చేయగలను. మర్యాదగా నువ్వే నిజం చెప్తే అది నీకే మంచిది' స్పష్టంగా అన్నాడు రుద్ర. కాస్త ఆలోచించాక.. ఏం పాలుపోని క్రాంతి.. ఆ హత్య తానే చేశానని ఒప్పేసుకొన్నాడు. అయితే ఆ కుర్రాడికి తనకు ఎలాంటి సంబంధంలేదని, తాను ఈ హత్య కావాలని చేయలేదని ఓ షాకింగ్ విషయం కూడా చెప్పాడు. అది విన్న రుద్ర అండ్ టీమ్‌కు ముచ్చెమటలు పట్టాయి. ఆ విషయం పక్కనబెడితే, క్రాంతినే ఆ కుర్రాడిని హత్య చేశాడని రుద్ర ఎలా కనిపెట్టాడు? ఓఆర్‌ఆర్‌పై పడివున్న కుర్రాడిని తానే హత్య చేశానని ఎట్టకేలకు ఒప్పుకొన్న క్రాంతి.. ఆ కుర్రాడికి తనకు ఎలాంటి సంబంధంలేదని, తాను ఈ హత్య కావాలని చేయలేదని చెప్పాడు. దీంతో మరెందుకు ఈ హత్య చేశావని ఇన్‌స్పెక్టర్ రుద్ర గద్దించాడు. దీనికి క్రాంతి స్పందిస్తూ.. 'సార్.. గత కొన్ని రోజులుగా నన్ను ఓ చీకటి శక్తి వెంటాడుతుంది. అది చెప్తేనే నేను ఈ అబ్బాయి మీదకు ఆ వాయువును వదిలా' అంటూ క్రాంతి చెప్తూ పోయాడు. ఆ మాటలు విన్న రుద్ర, హెడ్ కానిస్టేబుల్ రామస్వామి ఒకరి ముఖాలు ఒకరు చూసుకొన్నారు. 'ఏం బాబూ.. మేం మీకు ఎలా కనిపిస్తున్నాం? లాఠీకి పని చెప్పించేలా ఉన్నావే..' అంటూ కాస్త కఠువుగా అంటున్న రామస్వామిని వారించిన రుద్ర.. క్రాంతిని స్టేషన్‌కు తీసుకురమ్మని పురమాయించాడు. మరుసటి రోజు.. 'మిస్టర్ క్రాంతి. హత్య చేశానని ఒప్పేసుకొన్నావ్. అంతవరకూ ఓకే. అయితే, అసలు కారణం ఏమిటన్నది మాత్రం చెప్పకుండా ఏదేదో మాట్లాడుతున్నావ్. ఇది నీకు మంచిదికాదు' అంటూ గంభీరంగా అన్నాడు రుద్ర. 'సార్.. హత్య నేనే చేశా. అయితే, నాకు తెలియకుండానే అది జరిగిపోయింది. అసలు ఆ అబ్బాయి ఎవరో కూడా నాకు తెలియదు' క్రాంతి నిశ్చయంగా చెప్పాడు. 'తెలియని అబ్బాయిని ఎందుకు చంపావ్?' ప్రశ్నించాడు రుద్ర. 'చెప్పాను కదా సార్.. ఓ చీకటి శక్తి చెప్తేనే చేశా' మళ్లీ అదే చెప్పాడు క్రాంతి. దీంతో క్రాంతి అబద్ధమైనా చెప్తుండాలి లేదా మతి స్థిమితంగానైనా లేకుండా ఉండాలి అని రుద్ర మనసులో అనుకొంటూ ఉండగా కుర్రాడి పోస్ట్‌మార్టం రిపోర్ట్ వచ్చింది.

**సమాధానం :** క్రైమ్ స్పాట్‌కు వచ్చీరాగానే 'ఈ టైమ్‌లో ఓఆర్‌ఆర్‌పై ఏం చేస్తున్నారం'టూ క్రాంతిని రుద్ర ప్రశ్నించాడు. దానికి తాను ఓఆర్‌ఆర్ మీదుగా కారులో వెళ్తుండగా బ్యాటరీ డౌన్ కావడంతో కారు ఆగిపోయిందని క్రాంతి బదులిచ్చాడు. ఇంతలో ఎదురుగా రోడ్డు మీద జంతువు దేన్నో రక్కుతున్న శబ్దం వినిపించి కారు హెడ్‌లైట్లు ఆన్‌చేసి శవాన్ని చూసినట్టు చెప్పాడు. నిజానికి కారు బ్యాటరీ డౌన్ అయ్యాక, హెడ్‌లైట్లు కూడా ఆన్ కావు. ఈ చిన్న లాజిక్‌నే రుద్ర కనిపెట్టాడు. పక్కనే ఉన్న టోల్‌ప్లాజా నుంచి కారు దాటడం సీసీటీవీలో రికార్డు కావడంతో భవిష్యత్తులో ఈ హత్య తనమీదకు వస్తుందని భావించిన క్రాంతి.. తాను తప్పించుకోవడానికి ఏమీ తెలియనట్టు తానే పోలీసులకు సమాచారమిచ్చాడు. అయితే, కారు బ్యాటరీ డౌన్ అయిందని అబద్ధం చెప్పి దొరికిపోయాడు. కాగా.. క్రాంతి ఈ హత్యను ఎందుకు చేశాడు? ఒక్క గాయం కనిపించకుండా కుర్రాడిని ఎలా చంపాడు? దీని వెనుక కారణమేంటన్న విషయాలపై రుద్ర టీమ్ దర్యాప్తు మొదలుపెట్టింది.

# "ఇక 'మీ సేవ' మొబైల్ ఆప్ లో TGSRTC బస్ టిక్కెట్ పొందే సౌకర్యం

**హంస కలం వార్త, తెలుగు దినపత్రిక .. 24 - ఫిబ్రవరి -26**: టీజీఎస్ ఆర్టీసీ ప్రయాణికుల సౌలభ్యం కోసం మీసేవ మీ టికెట్ మొబైల్" యాప్ ద్వారా సేవల్ని అందుబాటులోకి తీసుకొచ్చింది. మంగళవారం సచివాలయంలో రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ , రవాణా శాఖ స్పెషల్ సెక్రటరీ వికాస్ రాజ్ , తెలంగాణ ఆర్టీసీ వీసీ ఱ ఎండీ వై.నాగిరెడ్డి , మీసేవ కమీషనర్ రవికిరణ్ తో కలిసి మీ మొబైల్ ఆప్ ను ఆవిష్కరించారు. ఈ సరికొత్త విధానం ద్వారా మీ టికెట్ మొబైల్ యాప్ ూ=ూ సేవలను కూడా అనుసంధానిస్తుంది. ప్రయాణీకులు సుదూర ప్రయాణాలు, ఇంటర్‌సిటీ బస్సు టిక్కెట్లను డిజిటల్‌గా బుక్ చేసుకోవడానికి వీలు కల్పిస్తుంది.

యాప్ ద్వారా అందించే సేవలు :

మొత్తం ూ=ూ సేవలు: 1,710

ూ/జ సేవలు: 450

నాన్-ఎ/సి సేవలు: 1,260

రోజువారీగా బుకింగ్ అయ్యే సీట్లు 13,000

"ముఖ్యమైన గమ్యస్థానాలు"

2. గ్రేటర్ హైదరాబాద్ జోన్ పరిధిలో ఐదు రకాల బస్ పాస్‌లు పొందే సౌకర్యం.

మీ టికెట్ మొబైల్ యాప్ ద్వారా ఇప్పుడు ఐదు కేటగిరీల సిటీ బస్ పాస్‌లు డిజిటల్‌గా అందుబాటులో ఉన్నాయి.

ు+ూ=ఙ బస్ పాస్ మాడ్యూల్ హైదరాబాద్ నగరంలోని ప్రయాణీకులకు మొబైల్ యాప్ ద్వారా నెలవారీ బస్ పాస్‌లను డిజిటల్‌గా తీసుకోవడానికి మరియు పునరుద్ధరించడానికి వీలు






కల్పిస్తుంది.అందుబాటులో ఉన్న క్యాటగిరీలు మరియు ఛార్జీలు:

1. సిటీ ఆర్డినరీ పాస్ ?1,400/నెల (సగటు నెలవారీ అమ్మకాలు: 8,000)

2. మెట్రో ఎక్స్‌ప్రెస్ పాస్ ?1,600/నెల (సగటు నెలవారీ అమ్మకాలు: 46,500)

3. మెట్రో డీలక్స్ పాస్-?1,800/నెల (సగటు నెలవారీ అమ్మకాలు: ?12,000)

4. గ్రీన్ మెట్రో లగ్జరీ ూ/జ నెలవారీ పాస్ అమ్మకాలు: 100) 2,200/నెల (సగటున నెలవారీ

5. పుష్పక్ ూ/జ పాస్ ?5,000/నెల (సగటు నెలవారీ అమ్మకాలు: 450)

3. ు24 టికెట్ (జంట నగరాలు)

గ్రేటర్ హైదరాబాద్ జోన్ (జంట నగరాలు) పరిధిలో కార్యకలాపాల కోసం ు24 టికెట్‌ను వీమఱఏనెవ్ మొబైల్ యాప్‌లో విలీనం చెయ్యడం జరిగింది.

24 టికెట్ అనేది 24 గంటల డిజిటల్ ట్రావెల్ పాస్, ఇది యాక్టివేషన్ సమయం నుండి సిటీ ఆర్డినరీ, మెట్రో ఎక్స్‌ప్రెస్ మరియు మెట్రో డీలక్స్ బస్సు సర్వీసులలో అపరిమిత ప్రయాణాన్ని అనుమతిస్తుంది.

రోజువారీ సగటు అమ్మకాలు: 16,830 టిక్కెట్లు

ఛార్జీల నిర్మాణం: పెద్దలు-130

పిల్లలు - 90

మహిళలు (ఇతర రాష్ట్రాలు) / సీనియర్ సిటిజన్ - 110

-24 టికెట్ పర్యాటకులకు, అప్పుడప్పుడు ప్రయాణించేవారికి మరియు ఒకే రోజులో బహుళ ట్రిప్పులు అవసరమయ్యే ప్రయాణీకులకు ప్రత్యేకంగా ప్రయోజనకరంగా ఉంటుంది. ఈ కార్యక్రమంలో టిజీఎస్ ఆర్టీసీ ఈడీలు . మునిశేఖర్ , వెంకన్న , ఖుస్రో షా ఖాన్ ,రాజశేఖర్ , ఫైనాన్స్ అద్వైజర్ శ్రీమతి విజయపుష్ప , సిటీఎం శ్రీమతి శ్రీదేవి , సిఈ(ఐటి) శ్రీమతి శ్రీదేవి,హైదరాబాద్ , రంగారెడ్డి ఆర్ఎం లు శ్రీమతి సుధాపరిమళ , శ్రీమతి. శ్రీలత పలువురు అధికారులు పాల్గొన్నారు.